# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 07 జూన్, 2025 16 పేజీలు






నేడే బక్రీద్ పండుగ

# త్యాగానికి ప్రతీక బక్రీద్

2 లో..

**ముస్లింల ప్రధాన పండగలు రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈ పండుగకు ఈద్ఉల్అజహా, ఈదుజ్జహా, లేక బక్రీద్ అని కూడా అంటారు. ఇస్లామ్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హజ్ 10వ తేదీన బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకుంటారు. ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ఈనెలలో ముస్లింలు చేయవలసి ఉంటుంది.**

ఈ మాసం ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రవత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరతారు... బక్రీద్ పండగను ఎందుకు జరుపుకుంటారు..? హజ్ యాత్ర కొరకు అరబ్ దేశమైన సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మసీద్ లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ ప్రార్థనలు చేస్తారు. ఈ మసీద్ కాబా గృహం చుట్టూ ఉంది. ప్రపంచంలోని ముస్లింలందరూ కాబా వైపు తిరిగి నమాజ్ ( ప్రార్థనలు ) చేస్తారు. దీనినే ఖిబ్లా అని కూడా అంటారు. హజ్ తీర్థయాత్రకు వెళ్ళినవారు మక్కా నుండి మదీనా (ముహమ్మద్ ప్రవక్త గోరీ ఉన్ననగరం) ను సందర్శిస్తారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధమోతాడు. ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు.

పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త

## బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో..

# ఆడెల్లు హతం..

- మొయిలారపు అడేళ్లు ఆలియాస్ భాస్కర్ మృతి
- నిన్న కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్..
- నేడు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆడెల్లు..

2 లో..




జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ నేషనల్ పార్క్ దండకారణ్యంలో బుధవారం రాత్రి నుండి మావోయిస్టులకు, పోలీసులకు మధ్య వరుసగా ఎదురుకాల్పులు జరుగుతూనే ఉన్నాయి. గురువారం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మినర్సింహాచలం అలియాస్ సుధాకర్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా, 24గంటలు గడవకముందే నేషనల్ అటవి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొమురం భీం జిల్లా మంచిర్యాల ఏరియా కమిటీ కార్యదర్శి మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మరణించినట్లుగా పోలీస్ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి.

## త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల పనులు మొదలు చేయించాలి

- నిర్మాణాలకు ఇసుక ఉచితం
- ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రుణాలు ఇప్పిస్తాం
- నిర్మాణాలపై ప్రతివారం సమీక్ష
- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం..

2 లో..



## భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి



కలెక్టర్ సత్య ప్రసాద్

2వ పేజీలో...

## బడిబాట విజయవంతం చేయాలి

ప్రతి ఒక్కరూ పాల్గొనాలి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



5వ పేజీలో...

# బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో.. ఆడెల్లు హతం..

## మొయిలారపు అడేళ్లు అలియాస్ భాస్కర్ మృతి

## నిన్న కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్..

## నేడు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆడెల్లు..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ నేషనల్ పార్క్ దండకారణ్యంలో బుధవారం రాత్రి నుండి మావోయిస్టులకు, పోలీసులకు మధ్య వరుసగా ఎదురుకాల్పులు జరుగుతూనే ఉన్నాయి. గురువారం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీనర్సింహాచలం అలియాస్ సుధాకర్ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా, 24గంటలు గడవకముందే నేషనల్ అటవి ప్రాంతంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొమురం భీం జిల్లా మంచిర్యాల ఏరియా కమిటీ కార్యదర్శి మైలారపు ఆడెల్లు అలియాస్ భాస్కర్ మరణించినట్లుగా పోలీస్ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. బీజాపూర్ దండకారణ్యంలో ఏం జరుగుతుందో..? ఏం జరగబోతుందోనన్న భయంతో ఆదివాసీ ప్రజలు చిగురుటాకుల్లా వణికిపోతున్నారు. పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు వందల సంఖ్యలో దండాకరణ్యాన్ని జల్లెడ పడుతునే ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా బోద్ మండలం కోచ్చర్లకు చెందిన ఆడెల్లు 1995 ప్రాంతంలో పిపుల్స్ వార్ పార్టీకి ఆకర్షితుడై అటువైపుగా అడుగులు వేసారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని ఆడెల్లు మైలరాపు భాస్కర్ చాలా కాలంగా పనిచేసారు. పోలీసులు చుట్టుముట్టిన ప్రతి సారి అనేకమార్లు ఆడెల్లు ఎదురుకాల్పుల నుండి తప్పించుకున్నారు. ప్రాణహిత నది పరివాహక ప్రాంతం మీదుగా పాత ఆదిలాబాద్ జిల్లా తూర్పు అటవి ప్రాంతంలో మావోయిస్టు పార్టీని బలోపేతం చేసారు. పార్టీ పున:నిర్మాణం కోసం ఆడెల్లు ఆ ప్రాంతం నుండి సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా, పెద్దపల్లి, హుజురాబాద్, హుస్నాబాద్, కరీంనగర్, ఎటూర్ నాగారం ప్రాంతాలలో పార్టీ బలోపేతానికి ఆడెల్లు విస్తృతంగా పర్యటించారు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి రోజు రోజుకు ఉనికి కష్టసాధ్యం కావడంతో, రిక్రూట్‌మెంట్ చాలా మేరకు తగ్గిపోయింది. ఈ ప్రాంతంలో సంచరించి, పలు సమస్యలపై దృష్టి సారించి, పార్టీని బలోపేతం చేయడానికి ఆడెల్లు కంకణాల రాజిరెడ్డి అలియాస్ వెంకటేష్, బడె దామోదర్ అలియాస్ చొక్కారావు ఈ ప్రాంతంపై ఒక దశలో దృష్టి సారించారు. ఇటీవల ఆరు మాసాలుగా తెలంగాణ ప్రాంత ఇంటలిజెన్స్ అధికారుల సూచనల మేరకు రాష్ట్ర పోలీస్ యంత్రాంగం రాష్ట్ర సరిహద్దులపై గట్టినిఘా పెట్టడంతో ఈ ప్రాంతంలో పార్టీ మనుగడకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. ఆడెల్లును కదలికలపై గట్టి నిఘా పెట్టడంతో తూర్పు జిల్లాలలో పార్టీ కనుమరుగవుతుందని పోలీసులు గమనించి, ప్రాణహిత నది ప్రాంతం దాటితే పక్కా సమాచారంతో ఆ వెంటనే పోలీస్ బలగాలు కుంబింగ్ నిర్వహించేవారు. పలుమార్లు ప్రాణాలతో తప్పించుకుని బయటపడ్డ ఆడెల్లు చత్తీస్‌ఘడ్ దండకారణ్యంలోకి వెళ్లిపోయి, అక్కడ కార్యకలాపాలు జరుపుతున్నట్లు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. 2020 ప్రాంతంలో ఆదిలాబాద్ జిల్లా తిర్యానీ అటవి ప్రాంతంలో ఆడెల్లుతో పాటు మావోయిస్టు పార్టీ కొందరు ముఖ్య నాయకులు అక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పోలీస్ ఇంటలిజెన్స్ వర్గాలకు సమాచారం అందడంతో భద్రత బలగాలు తిర్యానీ అటవీ ప్రాంతాన్ని చుట్టుముట్టడంతో ఆ సారి తప్పించుకున్న ఆడెల్లు. తెలంగాణలోకి అడుగు పెట్టడానికి వెనుకడుగు వేసినట్లు తెలిసింది. మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా ప్రాణహిత పరివాహక ప్రాంతంలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టుల ఏరివేత కోసం ప్రత్యేకంగా పోలీస్ కోబ్రా బలగాలు సరిహద్దు అడవుల్లో జల్లెడ పడుతున్న ఈ క్రమంలో ఎన్‌కౌంటర్ జరిగింది. అప్పటి వరకు మైలారాపు ఆడెల్లు మహారాష్ట్ర, తెలంగాణ, చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లోని ఇందిరావతి నది తీరంలోనే అనేక సంఘటనలు జరిగాయి. ఆనాడు జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆడెల్లు మృతి చెందినట్లు పోలీసులు భావించిన మృతదేహాల గుర్తింపులు ఆడెల్లు మృతుల్లో లేరన్న విషయం తెలుసుకున్న పోలీస్ యంత్రాంగం ఆనాటి నుండి ఆడెల్లుపై పోలీస్ బలగాలు ప్రత్యేక దృష్టి సారించాయి. తెలంగాణ ప్రాంత సరిహద్దులు మహారాష్ట్ర గడ్చిరోలి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి, ఎటూర్ నాగారం సరిహద్దు ప్రాంతాలలో తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ కొన్ని ప్రాంతాలను కార్యకలాపాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసింది. అప్పటి నుండి కర్రగుట్టల సమీపంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్యదర్శి బడెదామోదర్ అలియాస్ చొక్కారావు ఒక రహస్య ప్రాంతంలో షెల్టర్ తీసుకున్న సమాచారం అందుకున్న పోలీస్ బలగాలు భారీ ఎత్తున చుట్టుముట్టడంతో అక్కడి నుండి తప్పించుకున్న మైలారపు ఆడెల్లు ఇంత వరకు పోలీసుల కంటపడలేదు. నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలో సంచరిస్తున్నారన్న సమాచారంతో పోలీస్ బలగాలు వెంటాడి మట్టుపెట్టినట్లు తెలుస్తుంది. ఏదిఏమైనప్పటికి చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని వేలాది కిలోమీటర్ల దండకారణ్యంలో సంవత్సరకాలంగా మావోయిస్టులకు దెబ్బమీద దెబ్బ కోలుకోలేని విధంగా ఇప్పటికే కేంద్ర కమిటీ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులతో పాటు జోనల్ నాయకులు, వందమందికిపైగా మావోయిస్టు నాయకులు ఆపరేషన్ కగార్‌లో అసువులు భాయడంతో పార్టీ మనుగడ ప్రాశ్నార్థకంగా మిగిలిపోతుంది.

---

# త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్ల పనులు మొదలు చేయించాలి

## నిర్మాణాలకు ఇసుక ఉచితం

## ఎస్‌హెచ్‌జీ సభ్యులకు రుణాలు ఇప్పిస్తాం

## నిర్మాణాలపై ప్రతివారం సమీక్ష

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

**సిరిసిల్ల బ్యూరో, జూన్ 06, ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారితో త్వరితగతిన పనులు మొదలు చేయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లాలోని ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1413 ఇండ్లు గ్రౌండింగ్ కాగా, మిగతావి కూడా త్వరగా చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా గ్రామాల వారిగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటివరకు గ్రౌండింగ్ పై ఆరా తీశారు. ఇండ్ల మార్క్ ఔట్ లో!! ఉత్తమ పనితీరు చూపుతున్న పంచాయతీ కార్యదర్శులను అభినందించారు మిగతావారు కూడా వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. పేదలు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తుందని వివరించారు. మొదటి విడుతలో ఇంటి స్థలాలు ఉన్న వారికి రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు దశల్లో అందజేస్తున్నదని, 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని, బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయని వెల్లడించారు. మంజూరు పత్రాలు పొందిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తుందని వెల్లడించారు. సిమెంట్, స్టీల్ ధరలు తగ్గించేలా ఏర్పాట్లు చేస్తుందని వివరించారు. నిర్మాణానికి డబ్బులు లేని మహిళా సంఘాల సభ్యులకు గ్రామాల్లో మహిళా సంఘాల ద్వారా రూ. లక్ష రుణం అందిస్తామని, అందిస్తామని తెలిపారు. బేస్మెంట్, ఇతర దశలు పూర్తి కాగానే గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు ఫోటో తీసి అప్లోడ్ చేయించాలని పేర్కొన్నారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ సహాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో ఇంటి నిర్మాణానికి దాదాపు పది ట్రాక్టర్ల ఇసుక అవసరం ఉంటుందని ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శులు తమ తహసిల్దార్ దృష్టికి తీసుకెళ్లి ఇసుక తరలించి ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాల వారిగా గ్రూపులు పెట్టాలిజిల్లాలోని ఆయా గ్రామాల వారిగా లబ్ధిదారులతో వాట్సాప్ గ్రూపులు పెట్టాలని సూచించారు. ఆ గ్రూపుల్లో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి తెలియజేయాలని పేర్కొన్నారు. సెగ్రిగేషన్ షెడ్లు, కంపోస్టు షెడ్లు వినియోగించాలిజిల్లాలోని అన్ని సెగ్రిగేషన్ షెడ్లు, కంపోస్టు షెడ్లు వినియోగించాలని డీఆర్డీఓ శేషాద్రి సూచించారు. వర్మీ కంపోస్ట్ తయారీ పై వివరాలు ఇవ్వాలని పేర్కొన్నారు. వ్యక్తిగత, సామూహిక ఇంకుడు గుంతలు వినియోగంలోకి వచ్చేలా పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని. జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఐదు గ్రామపంచాయతీల్లో కంపోర్టు షెడ్లు నిర్మించే ఏర్పాట్లు త్వరలో చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, డీపీఓ షర్ఫుద్దీన్, డీఎల్పీఓ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి...

## జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

**రాయికల్ ప్రభాతవార్త:** రాయికల్ మండలం వీరాపూర్, ధావన్ పల్లి, మల్లాపూర్ మండల్ సాతారం గ్రామాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు. రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ రాయికల్ మండలం వీరా పూర్ ధావన్ పల్లి మల్లాపూర్ మండల్ సాతారం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అధికారులకు సూచించారు వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ఈ కార్యక్రమంలో జగిత్యాల మెట్పల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్ శ్రీనివాస్ రాయికల్ తహసిల్దార్ నాగార్జున. మల్లాపూర్ తహసిల్దార్ రమేష్. మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

# త్యాగానికి ప్రతీక బక్రీద్

# నేడే బక్రీద్ పండుగ

**పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:** ముస్లింల ప్రధాన పండగలు రెండు ఒకటి రంజాన్ రెండవది బక్రీద్. ఈ పండుగకు ఈద్‌ఉల్‌అజహా, ఈదుజ్జహా, లేక బక్రీద్ అని కూడా అంటారు. ఇస్లామ్ క్యాలెండర్ ప్రకారం 12వ నెల జిల్ హజ్ 10వ తేదీన బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకుంటారు. ఇస్లాం మతంలోని ఐదు ప్రధాన సూత్రాలలో ఒకటైన హజ్ తీర్థయాత్రను ఈనెలలో ముస్లింలు చేయవలసి ఉంటుంది. ఈ మాసం ప్రారంభంలోనే ముస్లిం ప్రజలు భక్తి ప్రవత్తులతో హజ్ తీర్థయాత్రకు బయలుదేరతారు... బక్రీద్ పండగను ఎందుకు జరుపుకుంటారు..?హజ్ యాత్ర కొరకు అరబ్ దేశమైన సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి చేరుకుని మసీద్ లో ఉన్న కాబా చుట్టూ ఏడు ప్రదక్షిణలు చేసి అక్కడ ప్రార్థనలు చేస్తారు. ఈ మసీద్ కాబా గృహం చుట్టూ ఉంది. ప్రపంచంలోని ముస్లింలందరూ కాబా వైపు తిరిగి నమాజ్ ( ప్రార్థనలు ) చేస్తారు. దీనినే ఖిబ్లా అని కూడా అంటారు. హజ్ తీర్థయాత్రకు వెళ్ళినవారు మక్కా నుండి మదీనా (ముహమ్మద్ ప్రవక్త గోరీ ఉన్ననగరం) ను సందర్శిస్తారు. అల్లాహ్ ఆదేశానుసారం ఇబ్రహీం తన ఏకైక పుత్రుడైన ఇస్మాయిల్‌ను బలి ఇవ్వడానికి సిద్ధమౌతాడు. ఆ సంప్రదాయాన్ని స్మరిస్తూ ముస్లింలు ఈ బక్రీద్ పండుగను జరుపుకుంటారు. హిజ్రీ అంటే ఏమిటి..?బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే జంతువని, ఈద్ అంటే పండుగని అర్థాలు ఉన్నాయి. జంతువును ఖుర్బాని ( దానం ) ఇచ్చే పండుగ కాబట్టి దీనిని ఈదుల్ ఖుర్బాని అని కూడా అంటారు. మహ్మదీయులు సంవత్సరాన్ని హిజ్రీ అనే పేరుతో పిలుసుకుంటారు. హిజ్రీ అంటే వలసపోవడం అని అర్థం. మహ్మద్ ప్రవక్త మక్కా నుండి మదీనాకు తరలివెళ్లడాన్ని హిజ్రీగా పేర్కొంటారు. ప్రతి ముస్లిం తన జీవిత కాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలన్నది ఇస్లాం మత సూత్రాలలో ఇదొకటి. త్యాగనిరతితోపాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగలోని ప్రధాన పరమార్థం దాగిఉంది. ఖురాన్ ఏం చెబుతోంది..?ఖురాన్ ప్రకారం.. భూమిపైకి అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఇబ్రహీం ఒకరు. ఆయన మక్కా పట్టణాన్ని నిర్మించి నివాస యోగ్యంగా మార్చారు. అల్లా ఆరాధన కోసం కాబా అనే ప్రార్థనా మందిరాన్ని కూడా నిర్మించి దైవ ప్రవక్తగా ఆయన పేరుపొందాడు. ఇబ్రహీం తనకు లేకలేక పుట్టిన బిడ్డకు ఇస్మాయిల్ అని పేరు పెట్టాడు. ఓ రోజు ఇస్మాయిల్ మెడపై కత్తిపెట్టి కోస్తున్నట్టు ఇబ్రహీం కలగన్నాడు. అల్లాహ్ ఖుర్బాని కోరుతున్నాడమోనని ఓ ఒంటెను బలిస్తాడు. అయినా, మళ్లీ అదే కల రావడంతో తన కుమారుడినే బలిదానం కోరుకుంటున్నారని భావించిన ఇస్మాయిల్ సిద్ధపడ్డాడు. ఇస్మాయిల్ మెడపై కత్తి పెట్టి జుబాహ్‌కు ఇబ్రహీం ఉద్యుక్తుడవుతుండగా అతని త్యాగానికి మెచ్చిన అల్లాహ్ దీనికి బదులుగా ఓ జీవాన్ని బలివ్వాలని జిబ్రాయిల్ అనే దూత ద్వారా కోరతాడు. అప్పటి నుంచే బక్రీద్ రోజున ఖుర్బాని ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని ముస్లిం భావిస్తున్నారు. ఖుర్బాని పరమార్థం ఏమిటి..?ఖుర్బాని అంటే పేదలకు మాంసాన్ని దానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలు ఉన్నాయి. ఖుర్బాని అంటే సాన్నిధ్యం, సామీప్యం, సమర్పణ, త్యాగం అని కూడా అర్థం. అంటే దైవ సాన్నిధ్యాన్ని పొందడం. దైవానికి సమర్పించడం. దైవం కోసం త్యాగం చేయడం అని భావం. అయితే, ఖుర్బాని ద్వారా రక్త మాంసాలు సమర్పించడం కాదని, రక్తం, ఇవి అల్లాకు చేరవని, భక్తి, పారాయణత హృదయంలో జనించే త్యాగభావం, భయభక్తులు మాత్రమే ఆయనకు చేరుతాయని ముస్లింల భావన. అంతే కాదు.. ప్రాణత్యాగానికైనా వెనుకాడ దని ఇదే ఖుర్బాని పరమార్థమని ముస్లిం పెద్దలు కొందరు అంటారు. మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదల ప్రజలకు, రెండో భాగం తమ బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగిస్తారు. ఖుర్బానిగా కోడిపుంజును ఇవ్వరాదు ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ రోజున ఖుర్బాని ఇస్తారు. జిల్ హజ్ నెల 11, 12 రోజుల్లో కూడా కొన్ని చోట్ల ఖుర్భాని ఇస్తూనే ఉంటారని తెలుస్తుంది. ఖుర్బానిగా సమర్పించే జంతువులకు అవయవలోపంలేని, ఆరోగ్యకర మైనవిగా ఉండాలి. ఒంటె, మేక లేదా గొర్రెను దైవమార్గంలో సమర్పించాలి. స్థోమత కలిగిన ప్రతి ముస్లిం దీనిని విధిగా ఆచరించాలి. అల్లా నియమ నిబంధనల ప్రకారం ఖుర్బానిగా కోడిపుంజును ఇవ్వరాదు. ఐదేళ్ల వయసు పై బడిన ఒంటె, రెండేళ్ల పై బడిన ఎద్దు, కనీసం ఏడాది వయసున్న మేక, గొర్రెలను బలి ఇవ్వాలి. ఖుర్భాని చేసే వ్యక్తీ వడ్డీతో కూడిన అప్పులు ఇవ్వడం, తీసుకోవడం చేయరాదు. ఈ నియమాలను తప్పక పాటిస్తారు. బక్రీద్ పండగ రోజున మటన్ మాత్రమే...బక్రీద్ పండుగ సందర్భంగా మటన్ బిర్యానీ, మటన్ కుర్మా, మటన్ కీమా, షీర్ కుర్మా, కీర్ లాంటి వంటకాలను తయారు చేస్తారు. ఇతరత్రా వంటకాలు చేస్తారు. మృతి చెందిన వారి సమాధులను దర్శిస్తారు. అన్ని గుణాల్లోనూ దానగుణమే ఉత్తమోత్తమమైనది. ఆకలి అనేది అందరి సమానమైనది కాబట్టి ఈ పండగకు నిరుపేద కుటుంబాలకు శక్త్యనుసారంగా దానధర్మాలు చేస్తూ కొంత కొంత మందికైన ఆకలి తీర్చగాలిగాం అని సంతృప్తి చెందుతారు. ధర్మం అంటే దానగుణం ముడిపడి ఉన్నదే మానవ ధర్మం. మతం ఏదైనా మానవత్వం గొప్పది.

# వందరోజుల ప్రణాళిక పకడ్బందీగా నిర్వహించాలి

## ◆ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

100 రోజుల ప్రణాళిక జిల్లాలో పకడిబందుల నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారుజగిత్యాల జిల్లాలోని జగిత్యాల్ కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి మున్సిపల్ కమిషనర్ అధికారులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా అర్బన్ మున్సిపల్ రూరల్ డెవలప్మెంట్ 100 రోజుల ప్రణాళిక పై మున్సిపల్ కమిషనర్ల తో రివ్యూ మీటింగ్ నిర్వహించిన జిల్లా కలెక్టర్.100 రోజుల ప్రణాళికపై మున్సిపల్ కమీషనర్లతో జిల్లా పాలనాధికారి అడిషనల్ కలెక్టర్ రివ్యూ నిర్వహించారు.చర్చించిన అంశాలు:లోతట్టు ప్రాంతాల పై దృష్టి సారించాలని సూచతడి పొడి చెత్త పై అవగాహన, మలేరియా డెంగ్యూ నివారణపై అవగాహన కార్యక్రమాలు, చర్యలు ఉధృతం



చేయాలని ఆదేశాలు. పన్ను వసూలు వేగవంతం చేయాలని తీసుకోవాల్సిన చర్యల గురించి దిశా నిర్దేశంవాటర్ ట్యాప్ కనెక్షన్లను ఆన్లైన్ చేయు పారిశుద్యంపై. దృష్టి కేంద్రించాలని సూచించారుఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల మున్సిపల్ కమిషనర్ స్పందన కోరుట్ల మెట్పల్లి రాయికల్ ధర్మపురి మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## బడిబాటను విజయవంతం చేయండి

ప్రభాతవార్త-కాల్వ శ్రీరాంపూర్:



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట శుక్రవారం నుంచి 19 వరకు విజయవంతం చేయాలని మండల విద్యాధికారి మహేష్ పేర్కొన్నారు దీనిలో భాగంగా ఈరోజు కూనారం గ్రామంలో ముఖ్య కూడలిలో సమావేశాలు నిర్వహిస్తూ డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించడం నిర్వహించారు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని డిజిటల్ బోధన వివిధ రకాల కృత్యాధార బోధనల ద్వారా బోధన జరుగుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడం జరిగింది ప్రభుత్వం ఇప్పటికే అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా అన్ని పాఠశాలలో మౌలిక వసతులను ఏర్పరచిందని మధ్యాహ్న భోజనం ఉచిత యూనిఫాం ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత నోట్ బుక్కులు తోపాటు అనేక రకాల సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నాయని గత సంవత్సరం 10వ తరగతి వార్షిక ఫలితాలలో కూడా ప్రభుత్వ పాఠశాలలు అద్భుతమైన ఫలితాలు సాధించాయని పేర్కొన్నారు. మండలంలో అన్ని పాఠశాలల్లో కూడా ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్యను పెంచాలని దానికి అనుగుణంగా ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు .

## ఘనంగా బిజెపి జిల్లా కార్యదర్శి వివాహ దినోత్స వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిజెపి జిల్లా కార్యదర్శి జంగా చక్రధర్ రెడ్డి వనిత దంపతులు వివాహ దినోత్సవ వేడుకలను శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలు జరుపుకున్నారు. తమ పెళ్లి రోజు సందర్భంగా వికలాంగుల పాఠశాలకు క్వింటాల్ బియ్యంతోపాటు రెండు ఫ్యాన్లు, నిత్యవసర సరుకులు, పండ్లు అందజేశారు. రాబోయే రోజులలో స్ఫూర్తి మానసిక విద్యార్థుల పాఠశాలకు తనవంతుగా వీలైనంత సహాయం చేయడానికి ముందుంటానని అన్నారు.

## ఘనంగా మాజీ ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ జన్మదిన వేడుకలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఎస్సీ కాలనీలో దీకొండ రాజేశం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రభుత్వ విప్ ఆరేపల్లి మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు నేరువట్ల సాగర్, మానుమండ్ల భూమయ్య, ఎదుల్ల అంజయ్య,మోదుంపల్లి గంగయ్య,మోదుంపల్లి భూమయ్య,మానుమండ్ల శ్రీనివాస్, నేరువట్ల మల్లేష్ ,మల్యాల కొమురయ్య,మానుమండ్ల మల్లేష్, నేరువట్ల దుర్గయ్య,బెజ్జంకి సంతోష్,నేరువట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన హోంగార్డ్ కుమారునికి పోలీస్ అధికారులు, సిబ్బంది ఆర్థిక సహాయం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి కోలుకుంటున్న హోంగార్డ్



దుర్యాల తిరుపతి పెద్ద కుమారుడు అయిన దుర్యాల అరుణ్ ని కరీంనగర్ సన్ రైస్ ఆసుపత్రిలో రామగుండం కమీషనరేట్ ఎంటిఒ ఆర్ఐ మల్లేశం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు పోలీస్ డిపార్ట్మెంట్ తరుపున అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు. అనంతరం రామగుండం కమిషనరేట్ నందు ఎంటిఒ విభాగం నుండి రూ.27,500, ఎఆర్ విభాగం నుండి రూ.32,000, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీస్ గ్రూప్ నుండి సేకరించిన రూ.17,500, ఆర్ఐ మల్లేశం తన తరుపున రూ.3000 మొత్తంగా రూ.80,000 దుర్యాల తిరుపతి రజిత అందజేశారు. ఆర్ఐ వెంట సిబ్బంది మైకాంత్, ఎర్ని రాజయ్య ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## వంగపల్లిలో వరుస దొంగతనాల కేసు చేధన

### ◆దొంగ అరెస్టు

కమలాపూర్, ప్రభాత వార్త:




హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామంలో ఇటీవల వరుస చోరీల ఘటనలు కలకలం సృష్టించాయి. ఈ ఘటనలపై శుక్రవారం కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.... వంగపల్లి గ్రామానికి చెందిన చిలువేరి ప్రశాంత్ అనే వ్యక్తి ఒంటరిగా ఉన్న మహిళలను, తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్ చేసుకుని దొంగతనాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇట్టి ఘటనలో గత వారం క్రితం అదే గ్రామానికి చెందిన ఏడు నెలల ఒక గర్భవతి తను ఒంటరిగా ఉన్నది చూసి అమ్మాయిపై దాడి చేసి, ఆమె మెడలో ఉన్న మూడు తులాల పుస్తెలతాడు దొంగిలించాడు. అదే రోజు తాళం వేసి ఉన్న మరో రెండు ఇండ్లలో ఐదు తులాల బంగారం దొంగిలించిన ఘటనాలను గుర్తు చేస్తూ అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. శుక్రవారం కమలాపూర్ బస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా పోలీసులకు నిందితుడు కనిపించగా నిందితుడిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి దొంగిలించిన 8 తులాల బంగారం, నగలను స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచినట్లు ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. కేసు విచారణలో పోలీసులు వారం రోజులు అహోరాత్రులు కష్టపడి కేసును చేదించారు. సిఐ హరికృష్ణ, ఎస్ఐ వీరభద్రరావు, సిబ్బంది మోహన్, విజయ్ కుమార్, వెంకటేష్ లు కీలక పాత్ర పోషించారు. వారి కృషిని ఏసిపి ప్రశాంత్ రెడ్డి అభినందించారు.

## విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

### ◆ఎంఈఓ రమేష్

ఓదెల ప్రభాతవార్త:




ఓదెల మండలంలోని హరిపురం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల బృందం అలాగే మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ సందర్భంగా ర్యాలీ తీసి గ్రామ కూడలిలో బడిబాట ప్రతిజ్ఞ చేశారు అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు పాఠశాల బృందం గ్రామంలో బడిబాట ర్యాలీ తీసి పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరినారు సుశిక్షి తులైన ఉపాధ్యాయులు బృందం ఆధ్వర్యంలో చక్కని విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని ప్రవేటు కు పంపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను ఎంఈఓ రమేష్ కోరారు ప్రభుత్వ ప్రయోజనాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు పంపాలని గ్రామ కార్యదర్శి భాస్కర్ కోరారు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న వివిధ ప్రయోజనాలను హెచ్ఎం ఏ మహేందర్ రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వై రమేష్ గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఏపిఎసి చైర్మన్ పద్మ సి అర్ పి ఓంకార్ ఎస్ఎంసి మాజీ చైర్మన్ అమ్ముల బిక్షపతి యాదవ్ ఏఎన్ఎం పద్మ సిఏ శ్రీలత ప్రధానోపాధ్యాయులు ఏ మహేందర్ రెడ్డి ఉపాధ్యాయులు శ్రీనివాస్ పావని హేమలత హైమావతి రాజు విద్యార్థులు పాల్గొన్నారు

## అంతర్జాతీయ యోగా దినోత్సవం

ఓదెల ప్రభాతవార్త:

ఓదెల మండలం లో అంతర్జాతీయ యోగా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో పొత్కపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణ లో యోగా కార్యక్రమాలు నిర్వహించినారు ఈ సందర్భంగా పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటామని తెలిపినారు. ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఆర్ ప్రభాకర్ మాట్లాడుతూ యోగా మన దైనందిన జీవితంలో చాలా ఉపయోగపడుతుంది రోజు యోగా చేయడం వలన మనసు స్థిరంగా ఉండటం ద్వారా మానసిక రుగ్మతలు తగ్గి బీపీ షుగర్ అదుపులో ఉంటాయి నడుము నొప్పి కీలనొప్పులు సయాటిగా థైరాయిడ్ అలాగే ఇతర శారీరక వ్యాధులు కూడా తగ్గుతాయి అని తెలిపినారు ఈ కార్యక్రమంలో ఎస్సై దీకొండ రమేష్ , ఆయుర్వేద వైద్యులు డాక్టర్ ఆర్ ప్రభాకర్ పోలీస్ సిబ్బంది యోగ శిక్షకు లు అవినాష్ సిబ్బంది రాజమల్లు శ్రవంతి పాల్గొన్నారు

# పేదింటి కల సాకారం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

**భీమారం, ప్రభాతవార్త :**

పేదింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్న భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అధికారులు,నాయకులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా పాలన సాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన వెంకట్రావుపేట గ్రామంలో జంగిలి వరలక్ష్మి, కట్కూo జ్యోతి, సుధవేని విజయ, చింతలకొట అంజలి, గొస్కుల గంగారాం తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, గత పది సంవత్సరాల్లో మాకు ఎలాంటి న్యాయం జరగలేదని కాంగ్రెస్



ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లోనే మాకు ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎర్ర నీల, కట్కూమ్ జ్యోతి, కొత్తపల్లి అజయ్, ఎండి మబ్బుల్, కొమిరెడ్డి తిరుపతి రెడ్డి, సొసైటీ చైర్మన్ కానుగంటి శ్రీనివాస్, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి సయ్యద్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, సోషల్ మీడియా ఇన్చార్జ్ భూరం అరుణ్, అడ్డగట్ట ప్రేమ్, కొత్తపల్లి కిరణ్, ఉత్కం అజయ్, బక్కురి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

# రేణుక ఎల్లమ్మ ప్రతిష్టాపన ఉత్సవాలు

**కోరుట రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలం చిన్న మెట్ పల్లి గ్రామంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజులపాటు జరగనున్న ఈ ఉత్సవాలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుక్రవారం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లె నరసయ్య, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, సందిరెడ్డి అనంతరెడ్డి, రహీం, డాక్టర్ సురేష్, నాగులపల్లి జైరెడ్డి, లింగంపల్లి రాజారెడ్డి, గౌడ సంఘం అధ్యక్షులు మోత్కూరి సత్యం గౌడ్, పడాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మన్నెగూడెం లో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బడీడు పిల్లలు బడిలో చేర్పించడంపై అవగాహన కల్పించారు. మనం అందరం కలిసి గ్రామం లోని పిల్లలందరు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విధంగా కృషి చేయాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని లోని మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, వి ఏ ఓ లు, యువజన సంఘాల నిర్వాహకులు, మాజీ విద్యార్థులు, గ్రామ సమైక్య సంఘాల సభ్యులు, మండల విద్యాధికారి యాళ్ల మధుసూదన్ రెడ్డి, మన్నెగూడెం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అనిల్ కుమార్, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, గ్రామ కార్యదర్శి శ్రీ చంద్రం, కారోబార్ సత్యం, ఏపీపీసీ చైర్మన్ దులూరి కస్తూరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో మండల స్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థి...

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



ఇటీవల వెలువడిన మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో మండలంలోని పైడిమడుగు ప్రాథమిక పాఠశాలకు చెందిన మర్రిపల్లి మహోన్నత్ కోరుట్ల మండల స్థాయిలో మొదటి ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్ల ప్రభాకర్, ఎంపీసీ చైర్మన్ భారతి, ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థిని అభినందించారు.

# కమలాపూర్ లో బడిబాట కార్యక్రమానికి శ్రీకారం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండల కేంద్రంలోని చావడి వద్ద నుండి తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమ లక్ష్యం బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం, విద్యార్థుల నమోదును పెంచడం. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టి చావడి దగ్గర నుండి పనగట్ల వరకు ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనం, యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందించడం జరుగుతుందని వివరించారు.

# భారత ప్రభుత్వ సర్టిఫికెట్ల పంపిణీ

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల మాస్టర్ మైండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక కావేరి గార్డెన్లో భారత ప్రభుత్వ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్ నిర్వాహకులు శివరాత్రి శివప్రసాద్ మాట్లాడుతూ నేటి యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి అని, కోరుట్ల మాస్టర్ మైండ్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 11 వేల మందికి నాణ్యమైన కంప్యూటర్ శిక్షణ అందించామన్నారు. ఈ సెంటర్ ద్వారా స్కిల్ ఓరియంటేషన్, సాఫ్ట్వేర్ ఓరియంటేషన్ కోర్సుల్లో అద్భుతమైన ప్రతిభ అందించడంలో ఏకైక భారత ప్రభుత్వ సర్టిఫైడ్ సంస్థగా గుర్తింపు సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన ఉపాధ్యాయులు కటకం సురేందర్, పలు విద్యాసంస్థల నిర్వాహకులు రాజేష్, వెంకటేష్, నరేష్, ప్రవీణ్, దేవయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్న మెట్పల్లి గ్రామంలోని లబ్ధిదారులకు మంజూరు పత్రాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కృష్ణారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆర్మూర్ గంగాధర్, కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, డైరెక్టర్ బొల్లె నరసయ్య, మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ రహీం, డాక్టర్ సురేష్, కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎల్లేటి మహిపాల్ రెడ్డి, సంధి రెడ్డి అనంతరెడ్డి, లింగంపల్లి రాజారెడ్డి, నాగులపల్లి జైరెడ్డి, సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచుటకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త,** శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల యందు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ బోధనను క్షేత్రస్థాయిలో విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేసి, అలాగే ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన తీరును క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తూ విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, గ్యాదరి రమాదేవి, గుళ్ళపెల్లి సాంబయ్య, వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్ వేణుగోపాల్, స్థానిక మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్ కుమార్, ఝాన్సీ, ఉమాదేవి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

### ● జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తు మహిళలను కోటశ్వరులగా తీర్చి దిద్దే ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని అందులో భాగంగా ఆయా ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న మహిళలకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ భివృద్ధి అధికారి రఘువరన్ అన్నారుశుక్రవారం రోజున జగిత్యాల రూరల్ మండల ఐకేపీ కార్యాలయ సమావేశ మందిరంలో జగిత్యాల చొప్పదండి నియోజకవర్గాల లకు చెందిన మహిళా స్వయం సహాయక సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహించారు అలీవ్ మహిళా శక్తి రాష్ట్ర ప్రాజెక్టు అధికారిణి పద్మావతి అన్నపూర్ణ మాట్లాడుతుగ్రామీణ ప్రాంతాల ఐకేపీ మహిళలకు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దెందుకు ఏఎల ఈఏపి అసోసియేషన్ ఆఫ్ లేడి ఎంటర్ప్రెన్యూర్ ఆఫ్ ఇండియా ప్రపంచ బ్యాంక్ నిధులతో భారత ప్రభుత్వ నిర్వహిస్తున్న రైసింగ్ అండ్ యాక్సిలెటరేటింగ్ ఎం ఎస్ ఎంఇ పెర్ఫార్మన్స్ లో భాగంగా తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ల సహకారం తో ఒకరోజు గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించి ఔత్సహిక



మహిళలకు పదిహేను రోజులు పరిశ్రమల నిర్వహణ మార్కెటింగ్ నిర్వహణ తదితర అంశాలను మెళుకవలు నైపుణ్యభివృద్ధి శిక్షణ ను ఇవ్వడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి యాదగిరిఎపిడి చరణ్ దాస్ జిల్లా డిపియం లు భారతి మల్లేశం జిల్లా ఎపియం కె.చక్రవర్తి మండల ఎపియం వి. గంగాధర్ ప్రాజెక్టు కొ ఆర్డినేటర్ ఎస్.అనిల్ కౌన్సిలర్ జీ. ప్రణీత డి. యం.జీ లు దాస్ సంతోష్ సీ. సీ. లు పి. గంగారం బి. రవీందర్, బి. మరియా జీ. శ్రీనివాస్ పి. సాగర్ జగిత్యాల రూరల్ అర్బన్ రాయికల్ సారంగాపూర్ బిర్పూర్ మల్యాల కొడిమ్యాల మండలాలకు చెందిన ఆయా యూనిట్ మహిళా సంఘాల సభ్యులు వి.ఓ. లు తదితరులు హాజరయ్యారు

## జగిత్యాల వార్త

## ప్రభుత్వ పాఠశాల ముద్దు.. కార్పొరేట్ పాఠశాలలు వద్దు

### ★బడిబాట కార్యక్రమం ప్రారంభించిన తహసిల్దార్

బీర్పూర్–ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూరు గ్రామంలో యుపిఎస్ పాఠశాల ప్రాదానోపాధ్యాయురాలు హేమలత ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం తుంగూర్ పాఠశాలలో మండల తాహసిల్దార్ సుజాత చేతుల మీదగా కరపత్రాలు అందజేససి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులు, గ్రామం లోని వాడవాడలా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను గురించి తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలలో ముద్దు ప్రైవేట్ పాఠశాల వద్దు అనవసర ఖర్చులు చేయొద్దు ప్రభుత్వ పాఠశాలను వినియోగించుకోవాలని గ్రామస్తులకు సూచించారు. తమ పాఠశాలలో చదివిన విద్యార్థులలో 5గురు పిల్లల వరకు గురుకుల ఫలితాల్లో ప్రతిభ చాటి సీట్లు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దావర్ రాహుల్, ఉపాధ్యాయులు జనార్ధన్, నారాయణరెడ్డి, ఏ అక్షయ్, శైలజ, అంగన్వాడి టీచర్, గంగలక్ష్మి ్మ రమాదేవి, విజయలక్ష్మి ్మ, మాజి ప్రజా ప్రతినిధి జితేందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా స్పెషల్ బ్రాంచ్ విభాగం లో హెడ్ కానిస్టేబుల్స్ గా విధులు నిర్వహించి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎ ఎస్ ఐ)గా పదోన్నతి పొందిన మహమ్మద్ ఆరిఫ్ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఎ ఎస్ ఐ పదోన్నతి స్టార్ చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## ఈవీఎం గోడౌన్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



శుక్రవారం రోజున జగిత్యాల జిల్లాలో గల ఈ వీ ఎం గోడౌన్ ను ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ వి ఎం భద్రతకు సంబంధించి ప్రతి నెలలో తనిఖీ. చేయనున్నారు శుక్రవారం ఈవీఎం గోడౌన్ సందర్శించడం జరిగిందని తెలిపారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, ఎలక్షన్ సూపరిం టెండెంట్, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ బండ శంకర్. బిజెపి. సత్యనారాయణ బి ఎస్ పీ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీమంత్రి రాజేశం గౌడ్ పేర్కొన్నారు.సమ్మర్ క్రికెట్ కోచింగ్ శుక్రవారం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాజీ మంత్రి రాజేష్ గౌడ్ ప్రభాకర్ రావు రిటైర్డ్ హెడ్మాస్టర్ కేడీసీఏ ఈసీ మెంబర్ విద్యాసాగర్ రావు హరికృష్ణ గౌడ్ మానాల పుల్లయ్యపుల్లయ్య గ్రౌండ్ ఇంచార్జ్ శ్రీనివాస్ సార్ జగిత్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి దాడి జలపతి కోచులు మహేష్ కిరణ్ ఐలెన్ యాదవ్ గోపాల్ రావు సహాయ సహాయక కోచ్ శ్రీరామ్ రౌతు గంగారెడ్డి జమీల్ పాల్గొన్నారు

## పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కరపత్రములను ఆవిష్కరించిన ఎంఈఓ

బీర్పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో శుక్రవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పి.ఎం.శ్రీ ఎంపీపీ ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట 650 కరపత్రములను మండల విద్యాధికారి సిరూప నాగభూషణం ఆవిష్కరించారు. బడిబాట ప్రతిజ్ఞ నిర్వహించరు. ఎంఈఓ ,ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉందని ప్రైవేట్ పాఠశాలలో అధికంగా ఫీజులు కట్టడంతో ఆర్థిక భారంతో ఇబ్బందులు పడవద్దని మన ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుందని కనుక మూడు సంవత్సరాల నుండి దాటిన విద్యార్థులను మన ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి అని తెలిపారు.,ప్రభుత్వం నుండి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు ,వర్క్ బుక్కులు, రెండు జతల యూనిఫాం, మధ్యాహ్న భోజనం,అల్పాహారంగా రాగిజావ మరియు కంప్యూటర్స్ , ప్రొజెక్టర్ ద్వారా విద్యా బోధన, వివిధ రకాల టాయ్స్, బొమ్మలు అటవస్తులు ఉన్నాయి,ఉన్నత విద్యారత గల ఉపాధ్యాయులు, విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి న్యూట్రిషన్ ఎప్పుడు అందిస్తున్నామని ,పాఠ్యాంశాలు సులభంగా అర్థం కావడానికి టి.ఎల్.ఎమ్ ద్వారా బోధిస్తున్నామని తెలిపారు. బడిబాటలో భాగంగా ఉపాధ్యాయ బృందంతో ప్లే కార్డుల ద్వారా నినాదాలతో బీర్పూర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ కరపత్రంలో ఉన్న విషయాలన్నిటిని విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన చేసి ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య ఉందని కనుక ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించండి అని అవగాహన చేసి 10 మంది విద్యార్థులను నమోదు చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరూప నాగభూషణం , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు ఎం .రమాదేవి, భోగ నాగరాణి, బి .స్వరూప, బి .లలిత, బి మోనిక, అంగన్వాడీ టీచర్ పద్మ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### ★ప్రధానోపాధ్యాయులు శేష చలపతి కే శ్రీనివాస్

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్ గ్రామంలో బడిబాట కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషాచలపతి ప్రారంభించారు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేష చలపతి కే శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా చలపతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు అభివృద్ధి జరిగి నాణ్యమైన విద్య లభిస్తుందని తల్లిదండ్రులు బడి బాట కార్యక్రమం లో ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులను చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాస్ ఆత్మ చరణ్ రావు ఎన్ రవి ఎం అమరేశ్వరి రాజా సాగర్ కే గణేష్ బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదవారి సొంత ఇంటి కల నెరవేరుతుంది

కొనరావుపేట–ప్రబాతవార్త:

ప్రభుత్వంలో పేదవారి సొంత ఇంటి కళనెరవేరుతుంది అనిమండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా అన్నారు శుక్రవారంమండలంలోని బావుసాయి పేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస లక్ష ్యమని ఎన్నికలముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నారని అన్నారు ఇచ్చిన మాట నిలబెట్టుకుని పేదవారికి ఎన్నో సంక్షేమ పథకాలు అందజేశారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నందు గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ జంగం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

### ❖జిల్లా విద్యాశాఖాధికారి రాము నాయక్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు ఉన్నాయని, విద్యార్థులు ప్రభుత్వ పాటశాలల్లో చేరేలా ప్రోత్సహించాలని జిల్లా విద్యాశాకాధికారి రాము నాయక్ అన్నారు.మండలంలోని వేంపేట గ్రామంలో శుక్రవారం జరిగిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాకాధికారి రాము నాయక్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన గ్రామస్తులను,విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని,ప్రీ ప్రైమరీ స్థాయి నుండి విద్యార్థులను తీర్చిదిద్ది ప్రాథమిక తరగతులకు పంపించాలని,ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వము అందిస్తున్న ఉత్తమ బోధనలు అందుకోవాలని, పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫామ్,మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు వినియోగించుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించిన అనంతరం, విద్యార్థులకు యూనిఫామ్ లను అందచేశారు.అలాగే గ్రామానికి చెందిన చిట్యాల సాహు అనే విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివి కోరుకొండ సైనిక్



స్కూల్,నవోదయ పాటశాలలో సీటు సాదించినందున విద్యార్థిని డీఈఓ ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యా సెక్టరల్ అధికారి మహేష్,మండల విద్యాశాకాధికారి మేకల చంద్ర శేఖర్,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగరాజకుమారి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మారంపల్లి శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గోరుమంతుల ప్రవీణ్,పల్లి శేఖర్ గౌడ్,నాయకులు రాజమల్లయ్య,ఏలేటి ముత్తయ్య, పుల్ల శేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పులకు నాంది భూ భారతి

### ✹ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంతో రెవిన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.మండలంలోని కొండ్రికర్ల గ్రామంలో శుక్రవారం జరిగిన భూభారతి అవగాహన గ్రామ సభలో రెవెన్యూ అధికారులతో కలిసి కృష్ణారావు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం ద్వారా పేద మధ్యతరగతి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసిందని,దీన్ని దృష్టిలో ఉంచుకొని శాసనసభ ఎన్నికలవేల కాంగ్రెస్ పార్టీ రైతులకు అన్యాయం జరగకుండా పటిష్టమైన చట్టం తీసుకొస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని,దానికి అనుగుణంగానే రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని తీసుకొని రావడం జరిగిందని గుర్తు చేశారు.భూభారతి వల్ల భూ సమస్యలు పరిష్కారం



అవుతాయని,ప్రజలందరూ దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,జెట్టి లింగం,కాంగ్రేస్ సీనియర్ నాయకుడు బిజ్జరపు శ్రీనివాస్,జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు బెజ్జారపు భూమాచారి, నాయకులు పుల్ల కిష్టగౌడ్,గడ్డం లింగారెడ్డి పాల్గొన్నారు.

# ఎంఆర్‌పిఎస్ వార్షికోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహిద్దాం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



జూలై 7న ఎంఆర్‌పిఎస్ 31వ వార్షికోత్సవాన్ని గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహిద్దామని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు పిలుపునిచ్చారు. పెద్ద పల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు మంథని చందు మాదిగ అధ్యక్షతన జరిగింది. ముందుగా అనుబంధ సంఘాల నూతన కమిటీల నిర్మాణం కార్యాచరణపై చర్చించారు. నెల రోజులపాటు ఎంఆర్‌పిఎస్, అనుబంధ సంఘాల సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా శ్రమించాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా ఎంఆర్‌పిఎస్ పెద్దపల్లి జిల్లా ఇన్‌ఛార్జి, ఎంఎస్‌పి జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వర రావు మాదిగ పాల్గొని ప్రసంగించారు. నూతన కమిటీల ఏర్పాటుతో సైన్యంలా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్తంగా మరో పోరాటానికి సిద్ధమవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ పెద్దపల్లి మండల ఇన్‌చార్జ్ అంబాల నరేష్ మాదిగ, పల్లె బాపు, మడిపల్లి దశరథం, కొండల రాజేందర్, కాసిపేట రాజయ్య, కన్నూరి ధర్మేందర్, అగ్గిమల్ల కొమురయ్య, తిప్పరాపు లక్ష్మణ్, కేక్కర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

### ●జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

క్వాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామపంచాయతీ లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు.వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ తాహసిల్దార్ జగదీశ్వర్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 11న మెగా వైద్య శిబిరం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని ఆర్యవైశ్య భవన్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి వారి ఆధ్వర్యంలో సోమాజిగూడ యశోద ఆసుపత్రి వారిచే ఈ నెల 11న మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు లయన్ నార్ల ప్రసాద్, సెక్రటరీ లయన్ ఎం.శ్రీధర్, కోశాధికారి లయన్ కోదాటి ప్రవీణ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నటరాజ శేఖర్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ సునీల్ దాచేపల్లి, డాక్టర్ నివేద రావు బలమూరి వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 9849427558, 9701348999 నెంబర్లకు సంప్రదించాలని సూచించారు.






# మెట్‌పల్లి వార్త

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవు

### ❖ మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దరిచేరవని,వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలు పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ తోగిటి మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు100 రోజుల ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో పట్టణంలోని 22వ వార్డులో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా తడి చెత్త,పొడి చెత్త,హానికరమైన చెత్త, హోమ్ కంపోస్టింగ్,120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ వాడకం నిషేధం పై వార్డు ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.అనంతరం కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..వర్షాకాలం దృష్ట్యా ముందస్తు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని,ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మీ ఇంటి నుండి వచ్చే చెత్తను తడి చెత్త,పొడి చెత్తగా వేరు చేసి,తడి చెత్తను ఆకుపచ్చ రంగు డబ్బాలో,పొడి చెత్తను నీలిరంగు డబ్బాలో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని పేర్కొన్నారు.తడి చెత్తను కంపోస్ట్ సెంటర్ కు తరలించి ఎరువుగా తయారు చేయటం జరుగుతుందని,పొడి చెత్తను డి.ఆర్.సి.సి సెంటర్ కు తరలిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, ఎండి.నిజాం,అశోక్,నరేష్,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలి

### -డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అన్నప్రసన్న కుమారి

గోదావరిఖని, ప్రభాతవార్త:

రోగ లక్షణాలు లేకపోయినా ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అన్న ప్రసన్న కుమారి మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం రామగుండం పట్టణ ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం అపరిశుభ్ర పరిస్థితుల్లో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రతి నెలా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు రామగుండం నగర పాలక సంస్థ తరపున ఔట్ పేషంట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు షాదిక్, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధూకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్వేత, ఊర్మిళ, ప్రియ దర్శిని, సానిటరీ జవాన్ సోమేశ్వర్, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను, విజయాలను ప్రజలకు వివరించండి

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కార్యశాల నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ కోర్డినేటర్ దేవేందర్ యాదవ్,హాజరైనారు 2025 జూన్ లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటింటికి గడపగడపకు చేరవేయాలని సూచించారు అదేవిధంగా సేవా సుపరిపాలన పేదల సంక్షేమం



వికసిత్ భారత్ కార్యకలాపాలను అన్ని గ్రామాలలో కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ కోఆర్డినేటర్ అనూష్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు, మండల మాజీ ఎస్టీ మోర్చా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్,భూత్ అధ్యక్షుడు వెంకటేష్ మాజీ దిశా కమిటీ మెంబర్ బట్టు పిర్యా నాయక్,బండారి మహేష్,భుక్య జగన్ నాయక్,మానలా రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## మండలంలో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు

వీర్నపల్లి ప్రభాత వార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో ముమ్మరంగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమలు జరుగుతున్నాయని బొంగు తిరుపతి అన్నారు శుక్రవారం రోజు బంజరు గ్రామంలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమాలకు హాజరైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొంగుతిరుపతి పేదింటి కలను సాకారం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారుఅర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేద ప్రజల పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని తెలిపిన తిరుపతి యాదవ్,ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు దపల వారీగా ఇస్తుందని అన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా మొదటి విడతలో మండలంలోని లాల్సింగ్ తండా గ్రామానికి రెండవ విడుతలో మండలంలోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు



చేయడం జరిగినది అన్నారు. ఈ సందర్భంగారాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రభుత్వ విప్,నియోజకవర్గ ఇన్చార్జ్ మహేందర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు ఏ ఎం సి డైరెక్టర్ పర్లపల్లి దేవయ్య,తుడుం జలందర్, లచ్చిరాం,మల్లయ్య లబ్ధిదారులు ఉన్నారు

## రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ మారుతి రెడ్డి అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్, లింగన్నపేట గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. భూ సంబంధించి ఆయా గ్రామాలకు చెందిన పలువురు రైతులు అధికారులకు అర్జీలు సమర్పించారు. ఆయా గ్రామాల్లోని భూ సంబంధించిన అర్జీలను అధికారులు స్వీకరించారు. రెండు గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల ద్వారా ఆయా గ్రామాలకు సంబంధించి 72 దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ సిబ్బంది ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## గోరంటాలలో బడి బాట

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మన ఊరు మనబడి ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం శుక్రవారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో నిర్వహించారు.ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయ బృందం, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల దగ్గరికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న వారికి వివరించారు.



కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎర్రం రవీందర్ రెడ్డి, ఏపిపిసి చైర్మన్లు సుమ, అనిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోహర్ రెడ్డి, ఉపాధ్యాయులు పొన్నాల బాల్ రెడ్డి, సంధ్య, భాగ్యలక్ష్మి ్ర, ఇందిర, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భవాని, శ్రీశైలం, మమత లత, నవ్య, జోత్స్న లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గర్జనపల్లి తండా పాఠశాలలో బడిబాట

వీర్నపల్లి ప్రభాత వార్త

మండలంలోని గర్జనపల్లి తండా !!బంగిరెడ్డి తండా ఎంపిపిఎస్ పాఠశాల స్కూల్ డెవలప్మెంట్ కమిటీని శుక్రవారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. తిరుపతి యాదవ్,ఎం. కావేరి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ లావణ్య, ఏ ఎం సి డైరెక్టర్ సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీకి గౌరవ సలహా దారులుగా బానోతు రవి నాయక్ మాజి సర్పంచ్ సీతరాంనాయక్ తండా, భూక్యా శ్రీనివాస్ నాయక్ మాజి సర్పంచ్ జవహర్లల్ నాయక్ తండా చైర్మన్ గా అజ్మీరా నవీన్ నాయక్, వైస్ చైర్మన్ గా భూక్య గజనలాల్,కార్యదర్శి గా బుజ్జగారి రాకేష్ గౌడ్,కోశాధికారి భూక్య రమేష్,కమిటీ సభ్యులు గా సరిత,మమత, బన్నాజీ,గోవర్ధన్, అనిత, లలిత,మానస,మంజుల ఉన్నారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు దేవేందర్ అంగన్వాడీ ఉపాధ్యాయులు రమాదేవి,మంజుల, ఏ ఎన్ ఎం మంజుల, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందేలా ప్రత్యేక శ్రద్దతో బడి బాట నిర్వహించాలి

సిరిసిల్ల బ్యూరో, జూన్ 06, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా ఈ నెల 6 నుండి 19 వరకు జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంపొందించడం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి బాల, బాలిక తప్పనిసరిగా పాఠశాలల్లో ఎనరోల్ అయ్యే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ పై కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు, అంగన్వాడి ఆయా ఏఎన్ఎం వివోఏలు కలిసి ఒక టీమ్ గా ఏర్పడి ప్రతి ఇంటిని సందర్శించి పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలల్లో విద్యార్థులుగా నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా బాలికల ఎనరోల్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ నూతన ఉపాధ్యాయుల ద్వారా అందిస్తున్న మెరుగైన నాణ్యమైన విద్యా బోధన, వసతులు ఉచిత పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం వివిధ పోటీ పరీక్షలు జేఈఈ నీట్ ఎంట్రన్స్ పరీక్ష కోచింగ్ డిజిటల్ క్లాస్ రూమ్ తరగతులు, విశాలమైన ప్లే గ్రౌండ్ మొదలగు వివరాలు తల్లిదండ్రులకు వివరించాలని అధికారులను ఆదేశించారు పదవ తరగతి ముగిసిన తర్వాత కూడా ఇంటర్ చదివేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండల సూపర్వైజర్ వారి పరిధిలో గల బాలికల పై శ్రద్ధ వహిస్తూ వారు చదువు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పట్టణాలలో వార్డు అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడ బాల కార్మికులు తప్పకుండా చర్యలు తీసుకోవాలని, పిల్లలంతా తప్పనిసరిగా పాఠశాలలో నమోదు కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పరిశ్రమలు, హోటల్స్, ఇట్టుక బట్టిలను తనిఖీ చేసి ఎవరైనా బాల కార్మికులు కనిపిస్తే వారిని వెంటనే పాఠశాలల్లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. వలస కూలీల పిల్లలు సైతం పాఠశాలలో నమోదయ్యేలా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ కూలీల కింద నమోదై జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబంలో పిల్లలు చదువుకుంటున్నారో లేదో పరిశీలించాలని, పిల్లలు చదువుకొని పక్షంలో వెంటనే వారిని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులుగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ శేషాద్రి, జిల్లా వైద్య అధికారి రజిత ,విద్యాశాఖ అధికారులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వెల్ఫేర్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బడిబాట ర్యాలీ

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఉపాధ్యాయుల బృందం శుక్రవారం రోజు హనుమాన్ ఆలయం నుండి గ్రామ పంచాయతీ వరకు బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఇ సందర్భంగా వారు మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ప్రతి ఒక్కరు పాఠశాలల అభివృద్ధికి బలోపేతం చేయడానికి మండల ప్రజలు తోడ్పాడాలని కోరారు

## రైతులు పంట మార్పిడి తప్పనిసరి

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ప్రతి రైతు పంట మార్పిడి తప్పని సరిగా చేపట్టాలని శాస్త్ర వేత్తలు సూచించారు. మండలములోని వల్లంపట్ల రైతు వేదికలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్ర వేత్తల కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు పాల్గొని మాట్లాడుతూ రైతులు యూరియాను ఎక్కువ మోతాదులో వాడటం వల్ల కలిగే నష్టాల గురించి వివరించారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల గురించి వాటి వివరించారు. రైతులకు వివిధ రకాల విత్తనాలు మరియు వాటి దిగుబడి గురించి వివరించారు. కొత్త విత్తనాలు వాడడం వల్ల వారికి పెట్టుబడి తగ్గి ఆదాయం ఎక్కువగా వస్తుందన్నారు. పంట మార్పిడి తప్పకుండ చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు డా.కె.కనకదుర్గ, కె భవ్య శ్రీ ,వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి, ఏరియా మేనేజర్ బి. ప్రేమ్ సాయి రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు క్లస్టర్ రైతులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ఎస్ ఐ గా సిరిసిల్ల అశోక్

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

ఇల్లంతకుంట మండల ఎస్ ఐ గా సిరిసిల్ల అశోక్ శుక్రవారం భాద్యతలు చేపట్టారు. గతములో పని చేసిన ఎస్ ఐ కదిరే శ్రీకాంత్ కరీంనగర్ లోని ఎల్ ఎం డి కాలనీ పోలీస్ స్టేషన్ కి బదిలీ అయ్యారు. గతములో రుద్రంగి మండలములో విధులు నిర్వహించిన సిరిసిల్ల అశోక్ ను ఇల్లంతకుంట బదిలీ చేసినట్లు జిల్లా ఎస్పీ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు సాకారం అవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పత్తికుంట పల్లె గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. మంజూరి ఐన ప్రతి పేద వాడు త్వరలో ఇల్లు నిర్మిస్తే విడతల వారీగా ప్రభుత్వం నిధులు తమ ఖాతా ల్లోజమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపిడివో, మాజీ ఎంపిపి ఐలయ్య యాదవ్, హౌజింగ్ ఏఈ శ్రీజ, కార్యదర్శి సాయిసుధ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోడ తిరుపతి రెడ్డి, జుట్టు నగేష్, ఎగుర్ల కనుకయ్య, అలువాల పద్మయ్య, బోడ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి తో రైతుల సమస్యలు పరిష్కారం...

### జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్..

మానకొండూర్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ఆర్ ఓ ఆర్ చట్టం రెవెన్యూ సదస్సుల ను నిర్వహించి రైతుల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా



ప్రభుత్వం పనిచేస్తుందని రైతుల సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గట్టుదుద్దనపల్లి గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్షీ ్మ కిరణ్ పాల్గొని గ్రామంలోని రైతుల సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులో తమ సమస్యలను తప్పకుండా పరిష్కారం చేపడతామని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, మండల నయాబ తాసిల్దార్ సమ్మయ్య, ఆర్ ఐ లు ప్రీతి, రాములు, పాల్గొన్నారు.

## విద్యుత్ నిత్య కోతలతో 300 కోళ్ల మృత్యువాత

చిగురుమామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన గందె సంతోష్ అను వ్యవసాయ రైతు తన పొలం పనులతో బాటు ఇటీవల బ్యాంకు రుణం ద్వారా మినీ పౌల్ట్రీ ఫారం కూడా ఏర్పాటు చేసుకున్నాడు. ఫారం లో దాదాపు అయిదు వేల బాయిలర్ కోళ్ల ను పెంచుతున్నాడు.



45రోజుల్లో పంట చేతికి వస్తుందనే సంతోషం మూడు రోజుల్లో ఆవిరైందని గొళ్లుమంటున్నాడు. గత మూడు రోజుల నుండి సుందరగిరి గ్రామం లో విద్యుత్ పనుల మారామ్మత్తు పనుల దృష్ట్యా నిత్యం గంటల పాటు విద్యుత్ కోతల వలన శుక్రవారం రోజున దాదాపు 30రోజుల వయస్సు కలిగిన 300 కోళ్లు మృత్యు వాత పడ్డాయని రైతు సంతోష్ ఆవేదన చెందుతున్నాడు. అదే పనిగా గంటల పాటు విద్యుత్ కోతలు విధిస్తే బాయిలర్ కోళ్ళు తట్టుకోలేవని అంటున్నాడు. మరో నాలుగు రోజుల పాటు ఇదే విధంగా నిరంతరం విద్యుత్ కోతలు విధించినట్లు అయితే మిగిలిన కోళ్లు కూడా మృత్యు వాత పడే అవకాశం ఉన్నదని రైతు అంటున్నాడు. చనిపోయిన కోళ్ల వలన జరిగిన నష్టం అంచనా వేసి, పరిహారం అందించి ఆదుకోవాలని రైతు గందె సంతోష్ ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నాడు.

## పల్లెల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట..

మానకొండూర్, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెల్ది, రంగపేట గ్రామాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను విద్యార్థులకు మంచి విద్య క్రమశి క్షణను అందిస్తుందని తెలిపారు. అనంతరం రంగపేట గ్రామంలో ప్రభు త్వం నుండి మంజూరైన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేపట్టారు. వెల్దిలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి గడ్డం వెంకటరమణ, వెల్ది ప్రభుత్వ హైస్కూల్ ఇన్చార్జి హెచ్ఎం కే శ్రీని వాస్, టీ సురేఖ, పి గోవర్ధన్. ఎస్ వెంకటేశ్వర్లు, పి వనిత, కే వీణ, శ్రీని వాస్,ఎండి యూసఫ్ పాషా.,ఎస్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ పద్మ, ఆర్. పద్మ సిఏలు జి అనిత, సౌజన్య, కనక లక్షి ్మ.



## దేశాన్ని ఎంతో ప్రగతి పథంలో నడిపించిన నేత నరేంద్ర మోడీ..

### మాజీ మేయర్ సునీల్ రావు..

మానకొండూర్, ప్రభాతవార్త :

బిజెపి ప్రభుత్వం లో 11 ఏళ్లుగా దేశ ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేసి దేశ చరిత్రలోనే గొప్ప నేతగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల మనసుల్లో నిలిచారని కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు అన్నారు. శుక్రవారం మానకొండూరు మండలం కేంద్రంలో మండల అధ్యక్షులు కంది రాజి రెడ్డి ఆధ్వర్యంలో దేశ ప్రధాని



నరేంద్ర మోడీ పదకొండు సంవత్సరాల సంకల్పంతో సహకారం మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు పాల్గొని మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు పేదలకు చేకూరేలా అమలు చేశారని, దేశ రక్షణ రంగంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశాన్ని ఎంతో ప్రగతి పథంలో నడిపించిన నాయకుడిగా పేరుగాంచారని తెలిపారు. ప్రపంచంలోనే దేశాన్ని అత్యున్నత స్థానంలో నిలపగలిగిన మహానేత నరేంద్ర మోడీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోచంపల్లి శ్రీనివాస్, కో కన్వీనర్ గాడి చర్ల భూమయ్య, నాయకులు రావుల శంకరాచారి, కత్తి ప్రభాకర్ శీలం కుమార్,మీసా రమణయ్య, అడప రవి, మార్కొండ రమేష్, ఎద్దులాపురం అశ్విన్ తేజ, కోల శ్రీనివాస్, మంద శ్రీనివాస్, యాదగిరి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా నూతన కార్యదర్శి కి ఆత్మీయ సన్మానం

చిగురుమామిడి, ప్రభాత వార్త:

సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఎన్నికై మొట్టమొదటిసారిగా చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి వచ్చిన పంజాల శ్రీనివాస్ ను శాలువా మెమొంటోతో సిపిఐ నాయకులు, ఓగులాపూర్ గ్రామ శాఖ నాయకులు సత్కరించారు. ఇటీవల జరిగిన సిపిఐ జిల్లా 23వ మహాసభలో జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పంజాల శ్రీనివాస్ శుక్రవారం రోజున చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి మొదటిసారిగా రావడంతో గ్రామానికి చెందిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివఆధ్వర్యంలో శ్రీనివాస్ కు మెమెంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ చిగురుమామిడి మండలం భారత కమ్యూనిస్టు పార్టీకి కంచుకోటగా ఉందని, ఓగులాపూర్ గ్రామంలో సిపిఐ ఉద్యమ నిర్మాత ముస్కు రాజిరెడ్డి ఈ ప్రాంతంలో పేద ప్రజల కోసం శ్రమించారని, భూమిలేని నిరుపేదల కోసం భూ పోరాటాలు చేసిన నాయకుడని, గ్రామంలో పేదలకు బలహీన వర్గాలకు ఇండ్లు నిర్మించిన గొప్ప నాయకుడని,ఇందుర్తి రంగారెడ్డి దొరకు వ్యతిరేకంగా దొంగ అప్పు పత్రాలు తగలబెట్టిన మహనీయుడు రాజిరెడ్డి అని అలాంటి మహనీయుని గ్రామంలో నాటి నుండి నేటి వరకు ప్రజాప్రతినిధులుగా ప్రజల కోసం పనిచేసే వారిని ఎన్నుకోవడం గ్రామ ప్రజలకు అభినందనలు అని రానున్న ఎన్నికల్లో కూడా మండలంలో అత్యధిక సర్పంచ్ ఎంపీటీసీ స్థానాలు గెలుచుకునే దిశగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,మాజీ జడ్పీటీసీ అందె స్వామి,మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి జైపాల్ రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బూడిద సదాశివ, అందె చిన్నస్వామి,తేరాల సత్యనారాయణ,సీనియర్ నాయకులు బద్దం కొమురెల్లారెడ్డి, జిల్లా శివాజీ,నాయిని రాజయ్య, చిగుర్ల రాజు, బూడిదకుమార్,



## రసాయనిక ఎరువులు తగ్గించండి

### -- అధిక దిగుబడి పొందండి

### -- శాస్త్రవేత్తలు

వీణవంక, ప్రభాత వార్త:

రైతులు తమ పంట క్షేత్రాలలో రసాయనిక ఎరువులు తగ్గించి, సేంద్రియ ఎరువుల వాడకం పెంచుకొని అధిక దిగుబడి పొందాలని శాస్త్రవేత్తలు అన్నారు. వీణవంక మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు, వికసిత కృషి సంకల్ప్ అభియాన్ లో భాగంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట క్షేత్రాలలో భూసారం పెరగాలంటే కొయ్య కాళ్ళను కాల్చకూడదని, భూసారం పెరగాలంటే పచ్చి రొట్టెను సాగు చేసుకోవాలని సూచించారు. అధిక దిగుబడి వచ్చే సన్న రకాలను వివరించారు. నారుమడి కట్టే ముందు విత్తన శుద్ధి చేరుకోవాలని, తద్వారా మోగి పురుగు, అగ్గి తెగులాంటివి రాకుండా అరికట్టవచ్చని సూచించారు. రైతు యాజమాన్య పద్ధతులు పాటించి మంచి దిగుబడులు పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు శ్రీనివాస్, నరేందర్, కృష్ణవేణి, విజయ్, ప్రశాంతి, ఇఫ్కో కంపెని ప్రతినిధి బాలాజీ, వ్యవసాయాధికారి గణేష్, విస్తరణాధికారులు రాకేష్, అచ్యుత్, గౌతమి తో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ లో బిజెపి వర్క్ షాప్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తలతో వర్క్ షాప్ జరిగింది. వికసిత్ భారత్, అమృతకాలం సేవా, సుపరిపాలన, పేదల సంక్షేమానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ పాకిస్తానీ ఉగ్రవాదులు పహాల్గంలో చేసిన దుశ్చర్యకు బదులుగా ఆపరేషన్ సింధూర్ పేరిట మన సైనికులు చేసిన పోరాటం గొప్పదని అన్నారు. పాకిస్తాన్ ను వివిధ రంగాల్లో ఏకాకి చేయాలని భారత ప్రభుత్వం చూసిందని అన్నారు. పౌరుల ప్రాణాలను కాపాడడానికి వీరోచితంగా పోరాటం చేసిన జవాన్ ను చూసి ప్రతి భారతీయుడు గర్వంగా తలెత్తుకునేలా చేసినందుకు గర్విస్తున్నామని అన్నారు. ప్రపంచం మొత్తం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి కొత్త నమ్మకం



ప్రోత్సాహం ఇచ్చిందని అన్నారు. ప్రధానిగా 11 సంవత్సరాల కాలంలో పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి అభివృద్ధి సాధించిందన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటి లోని సమస్యల పరిష్కారం కోసం బిజెపి పోరాటం చేస్తుందన్నారు. పట్టణంలో కోతుల బెడద వల్ల మహిళలకు ముఖ్యంగా చిన్నారులకు గాయపరిచినటువంటి అనేక సందర్భాలు ఉన్నాయన్నారు. కరీంనగర్ రోడ్డు, వరంగల్ రోడ్డు నందు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, కరీంనగర్ రోడ్ కాలేజ్ మూలమలుపు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో సిగ్నల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని అన్నారు. రానున్న ఎలక్షన్ లో ఖచ్చితంగా భారతీయ జనతా పార్టీ జెండా ఎగురుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి స్కాలర్షిప్ అర్హత సాధించిన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు

కమలాపూర్, ప్రభాత వార్త:

తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్ కు చెందిన నలుగురు విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మెంట్ కమ్ మీన్స్ సాల్కర్షిప్) 2026 కి వొడ్డిరాల శ్రీకాంత్, డాసి మోక్షిత్, సులుగురి రాహుల్, గుర్రం స్నేహిత్ లు ఎంపికయ్యారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహించే ఈ పరీక్షలో ఎంపికైన వారికి 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నాలుగు సంవత్సరాల పాటు 1200 రూపాయల స్కాలర్షిప్ లభిస్తుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను అభినందించారు.






## సాన్వి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:
కరీంనగర్ రేకుర్తిలో ఉన్న సాన్వి జూనియర్ కళాశాల,సాన్వి డిఫెన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా స్థాయి సాన్వి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను జూన్ నెల 8వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు సాన్వి విద్యాసంస్థల అధినేత ఎర్రంశెట్టి మునీందర్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.బ్యాడ్మింటన్ క్రీడలో ఆసక్తిగల ఇంటర్మీడియట్ విద్యార్థులు అవకాశం వినియోగించు కోవాలన్నారు. బ్యాడ్మింటన్ క్రీడను ప్రోత్సహించేందుకు కేటగిరీలుగా పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.మొదటి కేటగిరి అండర్ 18 విభాగంలో ఓపెన్ కేటగిరీలో గెలుపొందిన బ్యాడ్మింటన్ క్రీడాకారులకు విన్నర్ కు 3000 రూపాయలు, రన్నర్ కు 2000 రూపాయలు నగదు పారితోషికం ఇవ్వబడుతుందన్నారు.అలాగే రెండవ కేటగిరి సీనియర్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఓపెన్ కేటగిరి బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహిస్తున్నాట్లు చెప్పారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అండర్ 18 బ్యాడ్మింటన్ క్రీడాకారులు, సీనియర్ 35+ బ్యాడ్మింటన్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవలసినదిగా కోరుకుంటున్నామనీ అన్నారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవడం కోసం సాన్వి జూనియర్ కళాశాల ఫోన్ నెంబర్ 9246966660 సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవలన్నారు.జిల్లాలోని బ్యాడ్మింటన్ క్రీడాకారులు అవకాశం వినియోగించుకోవాలని మునీందర్ కోరారు.

## ఎస్.యూ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:
శాతవాహన యూనివర్సిటీ(ఎస్.యూ)ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) నూతన కమిటీనీ 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారనీ సిఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు.అందులో నూతన అధ్యక్షుడిగా ముల్కల దేవేందర్,ప్రధాన కార్యదర్శిగా ఆడుమలపల్లి అంజయ్య, కోశాధికారిగా చుక్క రజిత,ఉపాధ్యక్షుడిగా రాయమల్లు, తిరుమల్,దాసు,చుక్క రాజు,సహాయ కార్యదర్శిలుగా దినేష్,దేవరాజన్,దయామణి, కాంతారావ్ లను, ఆఫీస్ బేరర్స్ గా వెంకన్న,తిరుపతి, బాబుదాస్, శ్రీదేవి,ప్రమీల,మణెమ్మ లను ఎన్నుకోవటం జరిగిందన్నారు.

## వాగేశ్వరీ లో ఘనంగా ఫ్రెషర్స్ డే హంగామా.......

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని స్థానిక వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇంజనీరింగ్ కోర్స్ ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో ఇస్టరెల్ల2కె25 పేరిట ఫ్రెషర్స్ డే వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల జనరల్ సెక్రటరీ డా. గంద్ర శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...ఈసీఈ విద్యార్థులందరూ చదువుతో పాటు ప్రస్తుత ఎలక్ట్రానిక్స్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని, ప్రతి విద్యార్థి క్రమశిక్షణ,పట్టుదలతో అనుకున్న లక్ష్యాన్ని చేదించాల ని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జస్వంత్(బాయ్స్ యాంకరింగ్),రేణుశ్రీ(గర్ల్స్ యాంకరింగ్)ప్రోగ్రాం యాంకర్స్ గా వారి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థులు,జూనియర్ విద్యార్థులకు క్రీడలు నిర్వహించి విజేత లకు బహుమతులు అందజేశారు. విద్యార్థిని,విద్యార్థులు ప్రద ర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డా. గంద్ర శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డా. డి.శ్రీనివాస్ రెడ్డి, మెంబర్స్ ఆఫ్ ద సొసైటీ సి.హెచ్. ప్రకాష్ రెడ్డి, వి.వినోద్, కళాశాల ప్రిన్సిపాల్ డా. సి.హెచ్. శ్రీనివాస్, ఈసీఈ విభాగధిపతి డా. ఏ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు,విద్యార్థిని, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.




## ఎల్ యం డి నూతన ఎస్ఐ గా శ్రీకాంత్ గౌడ్..

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
తిమ్మాపూర్ మండలం ఎల్ఎండి పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా కదిరి శ్రీకాంత్ గౌడ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తిమ్మాపూర్ మండల శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు,జుదాం అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు, అలాగే బక్రీద్ పండుగను ముస్లింలు శాంతియుతంగా జరుపుకోవాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడే విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ వివేక్ కరీంనగర్ విఆర్ ఆఫీస్ కి బదిలీపై వెళ్లరు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేపట్టాలి..

### మానకొండూర్ మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు..

మానకొండూర్,ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టిన ఇందిరమ్మ పథకం లో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని మానకొండూరు మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు తెలిపారు. శుక్రవారం



మండల పరిధిలోని లలితాపూర్ గ్రామంలో ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన నూతన ఇండ్ల నిర్మాణానికి ఎంపీడీవో వరలక్ష్మి తో కలిసి మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆరుగురి కుటుంబాలకు ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఓదెలు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్ల ను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కరికి ఇండ్లు నిర్మించిన దాఖలాలు లేవని ఆరోపించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జీవిత, జి పి సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## సదాశివపల్లిలో.. ఘనంగా పోచమ్మ బోనాలు

మానకొండూర్, ప్రభాతవార్త:
సదాశివపల్లి గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మి భూలక్ష్మి బొడ్రాయి, నవగ్రహాల పునః ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా శుక్రవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనంతో డప్పు చప్పుళ్ల,శివసత్తుల పునకాలతో ఉరేగింపుగా బయలుదేరి గ్రామ శివారులోని అలయం వద్దకు చేరుకోని బోనాలు సమర్పించారు. గ్రామములో పండుగ వాతావరణ నెలకొంది.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,యువకులు,మహిళలు ప్రజా ప్రతినిధులు నాయకులు, కుల సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..



# కరీంనగర్ వార్త

## మండల పరిషత్ ముందు బిఆర్ఎస్ పార్టీ ధర్నా

చిగురుమామిడి, ప్రభాత వార్త:
తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పట్టాల విషయంలో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులతో కలిసి పేదల జీవితాలతో ఆడుకుంటున్నారని నిరసన వ్యక్తం చేస్తూ చిగురుమామిడి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య ఆధ్వర్యంలోశుక్రవారం రోజున మండల పరిషత్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం నాయకులు కొత్త



శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మామిడి అంజయ్య తో కలిసి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు కాకుండా కేవలం కాంగ్రెస్ నాయకులు చెప్పిన వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం, దానికి అధికారులు వంత పాడడం సరియైన పద్ధతి కాదని అన్నారు. ఎంతో పారదర్శకంగా ఎంపిక చేయాల్సిన అధికారులే ఇలా కాంగ్రెస్ నాయకుల మాటలు విని తప్పిదాలు చేయడాన్ని బి ఆర్ ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. అలాగే రాజీవ్ యువ వికాస విషయం లో కూడా చాలా తప్పిదాలు చేశారని అన్నారు. ఇప్పటికైనా అనర్హులుగా ఉన్నటివంటి వాళ్ళని గుర్తించి నిజమైన అర్హులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులని అధికారులని ఎక్కడిక్కడ ముట్టడిస్తాం అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం,మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, యువజన విభాగం అధ్యక్షులు తాటికొండ సందీప్ రెడ్డి జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, మాజీ మండల అధ్యక్షులు కృష్ణమాచారి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచుల ఫోరమ్ మండల మాజీ అధ్యక్షులు జక్కుల రవీందర్, మాజీ సర్పంచ్ లు సన్నీళ్ల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్, బోయిని శ్రీనివాస్,ఎంపిటిసి ల ఫోరమ్ మాజీ అధ్యక్షులు మిట్టపల్లి మల్లేశం, గ్రామశాఖ అధ్యక్షులు సంపత్ రెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి, బుర్ర తిరుపతి, తోడేటి శ్రీనివాస్, కత్తుల రమేష్, నాగేల్లి రాజిరెడ్డి, రావుల ఎంకన్న, నారాయణ, పిల్లి వేణు, బిల్లా వెంకట్ రెడ్డి,సన్నీళ్ల మల్లేశం, బోయిని రమేష్, నాయకులు మహంకాళి కొమురయ్య, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం..

### మండల మార్కెట్ వైస్ చైర్మన్ తిరుమల్ రెడ్డి..

మానకొండూర్, ప్రభాతవార్త:
పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని మానకొండూరు మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రంగపేట గ్రామంలో ప్రభుత్వ మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొజిడింగ్ పత్రాలను తిరుమల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా తిరుమల్ రెడ్డి మాట్లా డుతూ.. రంగపేట గ్రామంలోని పేద ప్రజలకు ఇంద్రమ్మ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణం మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగిరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, ఇందిర మ్మ కమిటీ సభ్యులు,పంచాయతీ కార్యదర్శి,గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు



# గుడిసెల్లో ఉన్న బడిఈడు పిల్లలు.. గుడిలాంటి బడికి రావాలి..

## హెచ్ఎం మేఘన..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని శుక్రవారం 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వచ్ఛంద సంస్థల యాజమాన్యాలు బడి బాట కార్యాక్రమాన్ని ఘనంగా చేపట్టాయి. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శనిగరం మేఘన, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోరగల తిరుమల పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో భారీగా బడిబాట కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య ముఖ్య అతిథిగా హజరైయ్యారు. హుజురాబాద్ ఆర్టిసీ డిపో ఏరియాలో రోజు వారి కూలీల గుడిసెల్లో జీవించే నిరుపేద కుటుంబాలను గుర్తించి, 5-16 సంవత్సరాల లోపు ఉండే పిల్లలు బడిలో మాత్రమే ఉండాలని, తల్లిదండ్రులు పనిలో ఉండాలని బడి బయట పిల్లలను గుర్తించి, ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ మేఘన, సామాజిక కార్యకర్త వేల్పుల ప్రభాకర్‌లు గుడిసె గుడిసె తిరుగుతూ.. తల్లిదండ్రులకు విద్యపై అవగాహన కల్పిస్తు గుడిసెలో ఉన్న బడిడు పిల్లలందరు, ఈ నెల 12వ తేది నుండి గుడిసెల్లో నుండి గుడిలాంటి బడిలోకి రావాలని పలువురు విద్యార్థుల పేర్లు నమోదు చేసుకున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత భోజనం, పౌష్టికాహారమైన గుడ్లు, పాలు, రాగిజీవ, ఉచితంగా బట్టలు, బూట్లు, పుస్తకాలు, నోట్‌బుక్‌లు, ఉచిత భోజనం నాణ్యమైన మాతృభాష తెలుగుతో పాటు ఇంగ్లీష్ విద్య అందిచడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు మేఘన తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. మీది మీది మెరుపులు చూసి, వేలు, లక్షల రూపాయల అప్పులు చేసి, ప్రైవేట్ పాఠశాలవైపు పోవద్దని ఉన్నత విద్యను అభ్యసించిన, ఉపాధ్యాయ బృందాలు ప్రభుత్వ పాఠశాలల్లో భోదన అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పిల్లలకే భవిష్యత్తులో సర్కారు కొలువులు దక్కుతుందని మేఘన తల్లిదండ్రులకు వివరించారు. బాలికల పాఠశాలలో కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించడం ద్వారా పేద కుటుంబాలకు మేలు చేసినవారమవుతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. విద్యతో పాటు క్రీడలు, ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు, మేడిటేషన్ కార్యక్రమాలు ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటాయని కమీషనర్ సమ్మయ్య తెలిపారు. ఈ బడిబాట కార్యక్రమం ర్యాలీలో ప్రజాప్రతినిధులు కల్లెపల్లి రమాదేవి, ఉజ్మా నురీన్, ఇమ్రాన్, రిటైర్డ్ హెడ్‌మాస్టర్లు వేల్పుల రత్నం, గుంటి రాజయ్య, సొల్లు సారయ్య, కెసరి మధుకర్ రావు, బండ కిషన్, పాఠశాల ఉపాధ్యాయులు పల్కాల ఈశ్వర్ రెడ్డి, ఆసియా, రోజారాణి, మాధవిలత, మారుతి ప్రసాద్, ఇమ్మడి సంపత్ కుమార్, శ్రీనివాస్, శ్రావణి, రాములు, శోభారాణి, సిఆర్పిలు దామోదర్, అమరేందర్, మున్సిపల్ కార్యలయ మేనేజర్ భూపాల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.



# గాంధీభవన్ సమావేశానికి హజరైన వెలిశాల, ఒడితల..

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.. పిసిసి అధ్యక్షులు

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశానికి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిశాల రాజేందర్‌రావు, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లతో పాటు ఇతర అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ నేతలు పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్‌ల అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో నేతలు హజరైయ్యారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పార్టీ నియోజకవర్గ ఇంచార్జిలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి ఏ స్థాయిలో తీసుకెళ్తున్నారో..? ఒక్కొక్కరిని పిసిసి అధిష్టానం అడిగి వివరాలు సేకరించినట్లు తెలిసింది. కాంగ్రెస్ పార్టీలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎక్కడ కార్యకర్తలు ప్రథమ, ద్వితీయ శ్రేణి నేతల మధ్య ఎలాంటి అరమరికలు లేకుండా విశాల హృదయంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా అడుగులు వేయాలని నేతలకు పార్లమెంట్ స్థాయి సమావేశంలో సూచించినట్లు తెలిసింది. రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలు అనుసరించవల్సిన విధి విధానాలపై రాష్ట్ర అధిష్టానం పలు సూచనలు చేసినట్లు తెలిసింది. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంక్షేమ కార్యక్రమాలను గ్రామాలలో గడప గడపకు తీసుకపోవడాన్ని పార్టీ అధిష్టానం అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ కార్యకర్తలు, నేతలు ఒకతాటిపైకి వచ్చి, ఐకమత్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యాక్రమాలను, 15నెలలో జరిగిన అభివృద్ధిని ప్రజల కళ్ల ఎదుట ఆవిష్కరించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో 90శాతానికి పైచిలుకు కైవసం చేసుకోవాలని, దానికి అందరు కలిసిమెలిసి ఐకమత్యంగా కృషి చేయాలని పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, డిసిసి అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారయణ, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, గ్రంథలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, కూడా చైర్మన్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి వెలిశాల రాజేందర్‌రావు, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు హజరైయ్యారు.



# త్యాగానికి, ప్రేమకు, సమానత్వానికి ప్రతీక బక్రీద్

## -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**
పవిత్ర బక్రీద్ పర్వదిన పండుగ త్యాగానికి, ప్రేమకు, సమానత్వానికి ప్రతీక అని, మానవతా విలువలను పరిరక్షిస్తూ, అన్నదమ్ములలా మమకారంతో జీవించే సమాజాన్ని నిర్మించేందుకు బక్రీద్ మార్గనిర్దేశం చేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మన నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరిసి, ప్రతి రైతు పంటలు బాగా పండాలన్న ఆశతో, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆహ్లాదంగా ఉండాలని నేను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని అన్నారు. మతాలకు, సాంప్రదాయాలకు అందరూ గౌరవం ఇచ్చే తెలంగాణ మట్టిలో ఈ పండుగ సామరస్యానికి ప్రతీకగా నిలవాలని అన్నారు. మన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు శాంతిగా, చల్లగా పాడిపంటలతో కళకళలాడుతూ బక్రీద్ వేడుకలు జరుపుకోవాలని ఆశిస్తూన్నానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.



# బడిబాటలో ఉపాధ్యాయులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి జెడ్‌పిఎస్ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను వివరించారు. ఉచిత పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజన కార్యక్రమం, ఉచిత నోటు బుక్కులు ప్రభుత్వం అందిస్తున్నదని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రమేష్, రాజేందర్, ఐలయ్య, సంతోష్ కుమార్, స్వామి, అవినాష్, రేణుక, స్రవంతి, ప్రమీల, జ్యోతి, సుజాత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద వార్త



# చత్తీస్గఢ్ పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్ట్ నాయకులు

బండి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్ ,మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు, రామన్న డిసి మెంబర్, మున్నా, సునీత, మహేష్ లతో పాటు పది మంది మావోయిస్ట్ నాయకుల కు పోలీసులు ప్రాణ హాని తలపెట్టకుండా వెంటనే కోర్ట్ లో హాజరు పరచాలి.. పౌర హక్కుల సంఘం తెలంగాణ..ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలోని ఒక గ్రామంలో నిన్న మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ మెంబర్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబెర్ మైలారపు ఆడేళ్ళు !! భాస్కర్, బండి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్ ,మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు, రామన్న డిసి మెంబర్, మున్నా, సునీత, మహేష్ లతో పాటు పది మంది మావోయిస్ట్ నాయకుల ను పోలీసులు ప్రాణాలతో పట్టు కొన్నారు. నిన్న సుధాకర్ ను ఎన్కౌంటర్ పేరున హత్య చేశారు. అలాగే ఈరోజు సాయంత్రం భాస్కర్ ను కూడా ఎన్కౌంటర్ పేర్న హత్య చేశారు. ఇంకా వారి అదుపులోని బండి ప్రకాష్, మిగతా మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేరున హత్య చేసే ప్రమాదముంది, వారికి ఎలాంటి హాని తల పెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని పౌరహక్కుల సంఘం తెలంగాణ డిమాండ్ చేస్తున్నది . ప్రాణాలతో దొరికిన దొరికిన మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేరా హతమార్చడం రాజ్యాంగ విరుద్ధం చట్ట వ్యతిరేకం.దేశవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులు, ,ప్రతిపక్ష పార్టీలు దీన్ని ముక్త కంఠం తో ఖండించాలని కోరుతున్నాం. మావోయిస్ట్ పార్టీ ప్రకటించినట్లు గా కేంద్ర ప్రభుత్వం కూడా కాల్పుల విరమణ ప్రకటించి,మావోయిస్ట్ పార్టీ తో శాంతి చర్చలు జరపాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ డిమాండ్ చేస్తుంది......

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## -- తహాశీల్దార్

**వీణవంక, ప్రభాత వార్త:**
రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని తహాశీల్దార్ అంబటి రజిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతులకు



ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతులు తమ రకరకాల భూ సమస్యల పై దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడకుండా సమస్యలను పరిస్కరించేందుకే గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా నాలుగవ రోజైన శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో జరుగగా 100 గా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దార్ నిజాముద్దీన్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ పరిశీలకులు రవి, నర్సయ్య లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక నూతన ఎస్ఐ గా ఎ. తిరుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ తోట తిరుపతిని కమిషనరేట్ కు బదిలీ చేశారు. కరీంనగర్ సిటిసి లో పని చేసిన తిరుపతి ఇక్కడి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని, మధ్యవర్తులు లేకుండా ఫిర్యాదుదారులు నేరుగా పోలీస్ స్టేషన్ రావచ్చన్నారు.

# ప్రమాద బీమా పథకం అమలులో దేశానికే ఆదర్శం సింగరేణి

♦ సింగరేణిబాట లో పలురాష్ట్రాల్లో ప్రమాదబీమా పథకం అమలు

♦ కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కు పంపిణీ కార్యక్రమంలో సిఅండ్ఎండి ఎన్.బలరాం

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణి సంస్థ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా అమలు జరుపుతున్న కోటి రూపాయల ప్రమాద బీమా పథకం దేశానికే ఆదర్శప్రాయం అయిందని సంస్థ సిఅండ్ఎండి ఎన్.బలరాం అన్నారు. ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన మణుగూరుకు చెందిన ఈపీ ఆపరేటర్ మూల్ చంద్ విశ్వకర్మ సతీమణి హరిదేవి విశ్వకర్మకి శుక్రవారం కొత్తగూడెం హెడ్డాఫీసులో కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేస్తున్న సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎండీ తన సందేశం ఇచ్చారు. మణుగూరులో ప్రమాదంలో మృతి చెందిన మూల్ చంద్ విశ్వకర్మకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో కార్పొరేట్ శాలరీ అకౌంట్ ఉందని, ఈ నేపథ్యంలో ఆయన కుటుంబానికి కోటిరూపాయల బీమా వర్తించిందన్నారు. దేశంలో ఏ ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంస్థల్లో లేని విధంగా సింగరేణి సంస్థ తొలిసారిగా బ్యాంకుల వారితో మాట్లాడి గరిష్టంగా కోటి 25 లక్షల రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు జరపడం జరిగిందని, దీనివల్ల ప్రమాద బాధిత మృతుల కుటుంబీకులకు ఆర్థికంగా గట్టి భరోసా లభిస్తోందన్నారు. సింగరేణిలో అమలు జరుగుతున్న ఈ ప్రమాద బీమా పథకాన్ని అసోం, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలతో పాటు కోల్ఇండియాలో కూడా అమలులోకి తీసుకువచ్చారన్నారు. బీమా రంగంలో విప్లవాత్మక పథకానికి మన రాష్ట్ర ప్రభుత్వ చొరవ, సింగరేణి ముందడుగే కారణమన్నారు. ఉద్యోగులు సుఖసంతోషాలతో ఉండాలని సంస్థ ఎప్పుడూ ఆశిస్తుందని, అయితే అనుకోని ప్రమాదాల వల్ల ఉద్యోగి మృతి చెందితే ఒక్కసారిగా ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో, బ్యాంకు వారితో మాట్లాడి శాలరీ అకౌంటు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యాన్ని అమలు జరపడం జరిగిందన్నారు. కాంట్రాక్టు కార్మికులకు కూడా 40 లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా పథకాన్ని అమలు జరుపుతున్నామన్నారు. కొత్తగూడెంలో మృతుడి కుటుంబీకులకు డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి.సూర్యనారాయణ, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్, పర్సనల్ కే.వెంకటేశ్వర్లు, ఎస్బిఐ డీజీఎం సత్యనారాయణ కోటి రూపాయల ప్రమాదబీమా చెక్కును హరిదేవి విశ్వకర్మకు అందజేశారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) ఎస్డిఎం సుభానీ, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు, జీఎం(ఆర్సీ) కుమారి నికోలస్, జీఎం(వెల్ఫేర్) జివి.కిరణ్ కుమార్, హెచ్ఓడీ (ఈఈ సెల్) ఎజెఎం.మురళీధర్, గుర్తింపు, ప్రాతినిథ్య, అధికారుల సంఘం నాయకులు ఎస్వి.రమణ మూర్తి, ఎస్.పీతాంబరరావు, సునీల్ వర్మ తదితరులు పాల్గొన్నారు .

## బూటకపు ఎన్కౌంటర్లతో మావోయిస్టులపై హత్యాకాండ


పెద్దపల్లి, ప్రభాతవార్త.



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో బూటకపు ఎన్కౌంటర్లు చేస్తూ, మావోయిస్టులపై హత్యాకాండ కొనసాగిస్తున్నాయని వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకుల ఆరోపించారు. వామపక్ష పార్టీల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అమరవీరుల స్తూపం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యంరావు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈదునూరి నరేష్, పౌర హక్కుల సంఘం నాయకులు మాదారపు కుమారస్వామి మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కాగార్ను వెంటనే నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని, కాల్పుల విరమణ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, తద్వారా శాంతిని నెలకొల్పాలని, లేదంటే రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లేపల్లి అశోక్, జి.జ్యోతి, జె.ప్రశాంత్, కె.కనకరాజు, టి.మల్లయ్య, ఎం.సూర్య, బి.అశోక్, యం.చంద్రయ్య, కే.మల్లేష్, డి.లచ్చన్న, ఎల్.భీమన్న, కొమురయ్య, రాజయ్య, ఎం.శ్రావణ్, బి.లెనిన్, మానస్ కుమార్, నవీన్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్కు జి ఎల్ బి కె ఎస్ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి డైరెక్టర్ పర్సనల్, జిఎం పర్సనల్ను కొత్తగూడెంలో ఐఎఫ్టియు అనుబంధ గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం (జిఎల్బికెఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ, ఉపాధ్యక్షులు ఈ.నరేష్లు వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణిలో సంవత్సరాల తరబడి పెండిరగ్లో ఉన్న మారు పేరు కార్మికుల సమస్య, ఇటీవల తీసుకొచ్చిన సర్క్యులర్ (టెన్త్ బి)లో దీని ప్రకారంగా ఇంటర్వ్యూలైన కార్మికులను మెడికల్ పంపకుండా ఈ సర్క్యులర్ను అమలు చేస్తూ విజిలెన్స్కు వ్రాయగా, దాదాపు 5 నెలలు గడుస్తున్న వారికి ఇప్పటి వరకు ఉద్యోగం అవకాశం ఇవ్వలేదని తెలిపారు. ఈ రెండు సమస్యలపై వారికి వివరించగా, దీనికి సానుకూలంగా స్పందించారని తెలిపారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళన చేపడుతామని అన్నారు.

## రూ.40లక్షలతో లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పనులు ప్రారంభం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలం దేవునిపల్లి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో దేవాదాయధర్మాదాయ శాఖ సిజిఎఫ్ నిధులు రూ.40 లక్షలతో చేపట్టిన పనుల ప్రారంభోత్సవం శుక్రవారం జరిగింది. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒగ్గుడోలు వాయిద్యాలతో తమ్మెల సన్నాయిలతో, పూర్ణకుంభంతో ఆలయఅర్చకులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఆలయశిఖర, ధ్వజస్తంభం, రాజగోపుర పునః ప్రారంభపనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయఅర్చకులు, ఆలయ అధికారులు ఘనంగా సన్మానించారు. స్వామివారి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, బొక్కల సంతోష్, సాగర్, ఆలయకమిటీ సభ్యులు శ్రీపతి సుమన్, నూగిళ్ల మల్లయ్య, భూతగడ్డ సంపత్, శ్రీధర్, తూములమహేష్, అశోక్ తదితరులున్నారు.

## వాలీబాల్క్రీడాకారులకు టీషర్ట్స్, అందజేత

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి బాలురఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జరుగుతున్న వాలీబాల్ వేసవిక్రీడా శిక్షణశిబిరం ముగింపు కార్యక్రమంలో భాగంగా సమ్మర్ క్యాంప్ లో పాల్గొంటున్న క్రీడాకారులకు జూలపల్లి గ్రామ నివాసి కీ''శే మల్లేతుల రాజు జ్ఞాపకార్థంగా వారి బాల్యమిత్రులు ( 50) టీషర్ట్స్ ,(50) మెమోంటోస్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారులకు టీషర్ట్స్, మెమోంటోస్ అందజేసిన రాజు బాల్యమిత్రులకి జూలపల్లి సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, కోచ్ కూసి రాకేష్, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు రాజశేఖర్, సురేష్, కేతన్, అరవింద్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## గోదావరిఖని ప్రెస్క్లబ్లో మునీర్ సంస్మరణ సభ

గోదావరిఖని, ప్రభాతవార్త.



సామాజిక ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ మునీర్ సంస్మరణ సభను శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్జీ 1 జిఎం లలిత్ కుమార్ తోపాటు వివిధ పక్షాల ప్రతినిధులు హాజరై మునీర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మునీర్తోపాటు అనారోగ్యంతో ఇటీవల అకాలమరణం పొందిన ప్రెస్ క్లబ్ సభ్యులు సిరిశెట్టి చిరంజీవి, చాతబోయిన శ్రీనివాస్ల ఆత్మశాంతికై శ్రద్ధాంజలి ఘటించారు. తదనంతరం ప్రారంభమైన సంస్మరణ సభలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.వంశీ, సీనియర్ జర్నలిస్టు ఎస్.కుమార్, మాదాసు రామ్మూర్తి, కార్మికసంఘాల నాయకులు కే.స్వామి, తుమ్మల రాజారెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, రియాజ్ అహ్మద్, కేంగెర్ల మల్లయ్య, కే.విశ్వనాథ్, ఐ.కృష్ణ, రాములు, తోకల రమేష్, కాంగ్రెస్ నాయకులు దీటి బాలరాజు, సీపీఐ నాయకులు గౌతమ్ గోవర్ధన్, సిపిఎం కార్యదర్శి మహేశ్వరి, మునీర్ సోదరుడు సంధాని తదితరులు మాట్లాడుతూ అమరజీవి మునీర్తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేశారు. ప్రజాపోరాట యోధుడు, కార్మిక సమస్యలపై అలుపెరుగని ఉద్యమం కొనసాగించిన గొప్ప వ్యక్తి మునీర్ అని పలువురు వక్తలు కొనియాడారు. మునీర్ ఆశయాల సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రెస్క్లబ్ ప్రధానకార్యదర్శి పందిళ్ళ శ్యాంసుందర్ స్వాగతోపన్యాసంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులునిమ్మకాయల ఏడుకొండలు, కొండ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ బాధ్యులు కైబెరం సతీష్, కెఎస్ వాసు, మాదాసు శ్రీనివాస్, జక్కం సత్యనారాయణ, దబ్బెట శంకర్, మయూర్, జెవి రాజు, కళాకారులు లక్ష్మీనారాయణ, దయా నర్సింగ్, జనగామ రాజనర్సు, ఎజ్జ.రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ సరోజన పెళ్లి రోజు వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



చెన్నూర్ ఎమ్మెల్యే, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి సరోజన దంపతుల పెళ్ళి రోజును పురస్కరించుకుని శుక్రవారం గోదావరిఖనిలోని అమ్మపరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాథ పిల్లలకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్స్, స్వీట్స్, పౌష్టికాహారాన్ని అందించడంతోపాటు అన్నదానం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కామ విజయ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ లీడర్ పి.మల్లికార్జున్ హాజరై కేక్ కట్ చేసి వివేక్, సరోజనలకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిప్పారపు మధు, కోరం నరేందర్ రెడ్డి, రఫిక్, ముచ్చకుర్తి మహేష్, సర్దార్, అఖిల్, చారి, దినేష్, శ్రీనివాస్, విజయ్, రాజు, కళ్యాణ్, కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రామగుండం పట్టణంలోని తబితా ఆనాథ పిల్లల ఆశ్రమంలో దక్షిణ మధ్య రైల్వే యూజర్స్ కమిటి మెంబర్ అనుమాన శ్రీనివాస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, మధు, జేమ్స్, ఇఫ్తకార్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ దిశ దశ మార్చిన మోడీ ప్రభుత్వం

బిజెపి కరీంనగర్ పార్లమెంటు కన్వీనర్
బోయినపల్లి ప్రవీణ్ రావు

**చొప్పదండి ప్రభాతవార్త,** భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాల లో భారతదేశ దశాదిశా మారిందని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు అన్నారు ఈ మేరకుబిజెపి చొప్పదండి రూరల్ మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో మండల (వర్క్ షాప్) కార్యశాలలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేపి నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం శుక్రవారం రోజున చొప్పదండి బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించారుఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన , నిర్ణయాత్మక నాయకత్వంలో, వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసం తో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు.మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధూ లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. జాతీయ పార్టీ పిలుపుమేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం... సంకల్పంతో సాకారం పేరిట చేపట్టాల్సిన ప్రోగ్రాంలను బిజెపి శ్రేణులు అందరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందులో ముఖ్యంగా జూన్5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 15 వరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని, తల్లి పేరుతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. అలాగే 21న



అంతర్జాతీయ యోగా దినోత్సవం, 23న డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్, 25న ఎమర్జెన్సీ డే లాంటి ముఖ్య కార్యక్రమాలను ఉన్నాయని, పార్టీ సూచన పత్రంలో ఉన్న అన్ని కార్యక్రమాలను పూర్తి స్థాయిలో చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. 11 ఏళ్ల మోదీ ప్రభుత్వ విజయవంత పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ , ప్రధాని మోదీకి అభినందనలు తెలియజేస్తూ , ఆపరేషన్ సింధూర్ ను విజయ వంతంగా చేపట్టిన భారత త్రివిధదళాలకు, ప్రధాని మోదీ కి అభినందనలు, కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఎంపిటిసిల మండల అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి తోట కోటేష్ సర్పంచ్ గుంట రవి బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి భూమిరెడ్డి విలాసాగరం అంజయ్య బద్దన పెల్లి రాజేందర్ ఎడ్ల సురేష్ ముద్దం చంద్రు దయ్యాల శేఖర్ దామెర మధుసూదన్ రెడ్డి జక్కుల అంజయ్య మడ్డి పరశురాములు తాటికొండ కుమార్ దూస చిరంజీవి గసికంటి రవి మండల సతీష్ ఏం ముని అయిదా మారుతి తిరుపతి కుక్కలఅంజయ్య తమ్మిడి రాజు తదితరులు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ నరేష్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి ఎస్ఐగా ఎన్ నరేష్ రెడ్డి బాధితలను స్వీకరించారు ఈ మేరకు ఆయన కరీంనగర్ నుండి చొప్పదండి పోలీస్ స్టేషన్కు బదిలీపై వచ్చారు చొప్పదండిలో పనిచేసిన మామిడాల సురేందర్ కరీంనగర్ కు బదిలీ అయ్యారు ఈ నేపథ్యంలో శుక్రవారం నరేష్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని అన్నారు చట్టపరిధి దాటితే ఎంతటి వారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు మండలంలోని ప్రజలు రాజకీయ నాయకులు అధికారులు అందరూ సహకరించాలని కోరారు

## చొప్పదండి లో ఘనంగా బడిబాట

చొప్పదండి ప్రభాతవార్త,



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలబాలురు చొప్పదండి లో బడిబాట ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యా యులతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. తదనంతరం పాఠశాల లో ఏర్పాటుచేసిన గ్రామసభ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ అన్ని రకాల సౌకర్యాలు ఉన్న మన పాఠశాలలో విద్యార్థులు అడ్మిషన్ తీసుకునేల ప్రోత్సహించాలని ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా తల్లిదండ్రులకు ఆర్థిక భారం తగ్గించి నాణ్యమైన విద్య అందించడం జరుగు తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఏ పీ సి అధ్యక్షురాలు అనూజ, పాఠశాల ఉపాధ్యాయులు కే శ్రీధర్ రెడ్డి, యు జలపతి, ఎండి జలీల్, ఈ సత్యనారాయణ. ఎండి పరీఫ్,టి వీరేందర్,కే కృష్ణ, కే చంద్రశేఖర్ కే వేణుమాధవ్, మరియు ఎం పద్మా, జి పుష్పలత,కే శారద బి సుధారాణి కే సమత ఎస్ శారద కే లక్ష్మి సంతోషమ్మ, ప్రాథమిక పాఠశాలచొప్పదండి ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాదేవి, ఎంసుదేష్ణ ఏ సునీత, సిఆర్పిలు బి శ్రీనివాస్, అశోక్, భవిత సెంటర్ ఉపాధ్యాయుడు పెద్ది శ్రీనివాస్, కట్టె కోల పద్మఅంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి లు పాల్గొన్నారు.

## అంకుశాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కాపాడాలనీ తహశీల్దార్ కు వినతి పత్రం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో గల సర్వేనెంబర్ 570లో ప్రభుత్వ భూములను కాపాడాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వద్దూరి కిషోర్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట మండల తహశీల్దార్ వెంకట్ రెడ్డికి కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అప్పటి టిడిపి ప్రభుత్వం నిరుపేద కుటుంబానికి చెందిన పేద ప్రజలకు 180 గజాల చొప్పున ఇవ్వడం జరిగిందని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం అండదండలతో కొంతమంది వ్యక్తులు, నాయకులు ఒక మూటగా ఏర్పడి ప్రభుత్వ భూములను కబ్జా చేయాలని చూస్తున్నారని అదే విధంగా కొన్ని గుంటలలో అక్రమ కట్టడాలు కడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రభుత్వ అధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని, లేనియెడల కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

## రుక్మాపూర్ లో బడిబాట

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని రుక్మాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ గఅధ్యక్షతన బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ మేరకుప్రొఫెసర్ జయశంకర్ బడి బాట గ్రామసభకు అతిథిగా తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ పాల్గొని మాట్లాడారు ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా నేడు ఈ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించింది. అందుకుగాను నేటి బడిబాట గ్రామసభను మొదలుకొని ఈ నెల 19వ తేదీ వరకు పలువిధములుగా కార్యక్రమాలను జరుపుకోవడం జరుగుతుందని జరిగే ఈకార్యక్రమాలకు గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిదులు, ప్రజలందరి సహాయసహకారాలతో ప్రభుత్వ మార్గదర్శకాలను సంపూర్ణ రీతిలో పూర్తి చేసుకొని ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలను పెంచుకొనే లక్ష్యంగా, సర్కారీ స్కూళ్ళపై విశ్వాసం పెంచేలా, విద్యాప్రమాణాలను వివరిస్తూ నూతన ప్రవేశాలను పెంచేలా అందరం కృషిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి శ్రీమతి మాచెర్ల విజయ, మాజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్, వి వో లు కవిత,మంగ, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలీ దేవి, పురప్రముఖులు నెరుమట్ల మోహన్, కార్యాలయ సిబ్బంది లంక రాజేందర్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

## టిబి రహిత తెలంగాణకై కృషి

నాగుల.గోపాలరావు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.

**ములుగు జిల్లా బ్యూరో,ప్రభాతవార్త,** టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలో గ్రామాలలో "వందరోజుల క్యాంపెయిన్ "ను జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం సిబ్బందిని ఉద్దేశించి డిఎంహెచ్వో మాట్లాడుతూ," ప్రతి ఒక్కరిపై దృష్టి!! టిబి రహిత తెలంగాణకై కృషి" అనే నినాదంతో గ్రామాలలో వైద్య సిబ్బంది ముందుకెళ్లాలని తెలియజేశారు.గ్రామాలలో మొదట పాత టిబి కేసులు, మద్యపానకు అలవాటైన వ్యక్తులు, మధుమేహము కలిగిన వ్యక్తులు, హెచ్ఐవి తో బాధపడుతున్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిలో ప్రతి ఒక్కరికి తెమడ పరీక్షల నిర్వహణకు గ్రామాల వారిగా ప్రణాళికలను తయారు చేసుకొని షెడ్యూల్ ప్రకారము గ్రామాలలో తేమడ పరీక్షలు చేయించాలని సిబ్బందికి తెలిపారు.నిస్సహాయక స్థితిలో ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించి వారిని కూడా 108 వాహనాల ద్వారా జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువెళ్లి ఎక్స్రేలు, సిబి నాట్ పరీక్షల ద్వారా అత్యంత ఖచ్చితత్వంతో టిబి నిర్ధారణ చేసి వారికి మందులను పంపిణీ చేయాలని వివరించారు. టిబి నిర్ధారణమైన వ్యక్తులను వివరాలను" టిబి మిత్ర భాగస్వాములను" చేసి వారికి న్యూట్రీషియన్ కిట్స్, ఆర్థిక సహాయము అందేటట్లు చూడాలని సిబ్బందికి తెలిపారు. టిబి ని తొందరగా గుర్తించి వారికి మందులు పంపిణీ చేసి చికిత్స ను అందించినట్లయితే టీబి వ్యాప్తిని అరికట్టవచ్చునని వివరించారు. గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి గ్రామాలలోని పోషకాహార లోపము ఉన్న వ్యక్తులను, హెచ్ఐవి తో బాధపడుతున్న వ్యక్తులను ,వ్యాధి నిరోధకత తక్కువగా వ్యక్తులందరికీ తెమడ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ దుర్గారావు టిబి ప్రోగ్రాం కోఆర్డినేటర్ సమ్మయ్య , చంద్రమోళి, రాజు ల్యాబ్ టెక్నీషియన్ మరియు టీబీ ప్రోగ్రాం సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రధానోపాధ్యాయులు వజ్జ తిరుపతి

**ములుగు, జూన్ 6, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ, ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్నటువంటి బడిబాట 202526 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థుల నమోదు నమోదు ప్రక్రియను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లంపల్లి యందు నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా సమీప గ్రామాలు అనగా దేవ నగర్, మంచినీళ్లపల్లి ,కుమ్మరిపల్లి, సందర్శించి బడి ఈడు పిల్లలను గుర్తించి నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు మండల విద్యాశాఖ అధికారి ములుగు వజ్జ తిరుపతి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది. అంతేకాకుండా ముందుగా తల్లిదండ్రుల సమావేశం కూడా నిర్వహించటం జరిగింది .ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించమే ప్రభుత్వ లక్ష్యం

◆ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:

పేద ప్రజలకు ఉచిత వైద్యం అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో రూ. 1 కోటి 43 లక్షలతో నిర్మితమవుతున్న 30 పడకల ఆసుపత్రి పనులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాల ప్రజల చిరకాల స్వప్నం నెరవేరుతుందని అన్నారు. వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం కోసం ఆస్పత్రి నిర్మాణం చేయడం జరుగుతుందని, వీలైనంత త్వరగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ ప్రజా ప్రభుత్వము ముందుకు పోతుందని, ఆనాడు రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు ఉచిత వైద్యం అందజేయాలని ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు చేస్తే ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. వైద్య పరంగా పేదలకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజలకు విద్య వైద్యం అందించడం జరుగుతుందని, గత ప్రభుత్వ హయంలో రూ. 400 కోట్లు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందజేస్తే ప్రజా ప్రభుత్వంలో 800 కోట్లు అందజేయడం జరిగిందని



అన్నారు. రుద్రగి మండల కేంద్రానికి 42 కోట్లతో ఏటీసీ సెంటర్, 200 కోట్లతో వేములవాడ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయడం జరిగిందని, రుద్రంగి మండల కేంద్రంలో ఆసుపత్రి నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, 10 సంవత్సరాలుగా ప్రజలు ఎంతగానో ఎదురు చూస్తున్నా ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎంఎల్ఏ వెంట ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జడ్పీటిసి గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత, ఆలయ చెర్మెన్ కొమిరె శంకర్ నాయకులు గండి నారాయణ, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్, తర్రె లింగం, పిడుగు లచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

వేములవాడ వార్త

## ప్రభుత్వానికి రాజన్న ఆలయ ఆదాయం మీద ఉన్న శ్రద్ధ..

## కోడెల సంరక్షణ మీద లేకపోవడం బాధాకరం

◆బిజెపి రాష్ట్ర నేత ప్రతాప రామకృష్ణ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



ప్రభుత్వానికి ఆదాయం మీద ఉన్న శ్రద్ధ చిత్తశుద్ధి రాజన్న కోడేల సంరక్షణ మీద లేకపోవడం బాధాకరమని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప్ రామకృష్ణ అన్నారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ గోశాలను బిజెపి నాయకులతో కలిసి వారు శుక్రవారం సందర్శించారు. గోశాల పరిస్థితులు చూస్తుంటే హృదయ విదారకంగా ఉందన్నారు. కోడెలకు సమయానికి మేత వేయకపోవడం, చిన్న, పెద్ద తేడా లేకుండా అన్ని కోడెలను ఒకే షెడ్ లో ఉంచడం వలన ఇబ్బందులకు గురై మృత్యువాత పడుతున్నాయని మండిపడ్డారు. వారం 10 రోజులలో గోశాల పరిస్థితుల్ని చక్కదిద్దకపోతే పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. వారి వెంట రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి పట్టణ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు ఉన్నారు.

## వేములవాడ ఏరియా ఆస్పత్రిని సందర్శించిన కాయకల్ప ఫైనల్ అసెస్మెంట్ టీమ్ సభ్యులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని శుక్రవారం కాయకల్ప అసెస్మెంట్ టీం సభ్యులు సందర్శించారు. డాక్టర్ సతీష్ మరియు అస్సెసర్ స్టెల్లా లతో కూడిన టీమ్ సభ్యులు ఎన్ జీ ఓ ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో తనిఖీలు నిర్వహించి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వ్యాధి నివారణ, నిర్ధారణ, పారిశుద్ధ్య నిర్వహణ, పర్యావరణ రక్షణ, ఆసుపత్రి నిర్వహణ వంటి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఇంచార్జీ సూపరింటెంట్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుతున్న సేవలు, నిర్వహణ పట్ల కాయకల్ప టీమ్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారని, గతంలోనూ ఈ ఆసుపత్రికి మూడుసార్లు కాయకల్ప అవార్డుతో పాటు ఎన్క్వాస్ లో మొదటి స్థానం, లక్ష్యలో మొదటి స్థానంలో నిలిచిందని, ఈ ఏడాది సైతం ఆసుపత్రి మరోసారి కాయకల్ప అవార్డులో మొదటిస్థానంలో నిలుస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు. వారి వెంట ఆర్.ఏం.ఓ పెరుక తిరుపతి, వైద్యులు నిషాత్ సల్మా, సుభాషిణి, సంతోష్ చారి, జిన్నా ప్రణతి రెడ్డి, నిక్షిప్త, వర్షిణి, ఏ.ఓలు నాగభూషణం, నాగరాజులతో పాటు నర్సింగ్ సూపరిండెంట్స్ సుందరి, అంజమ్మ, విజయలక్ష్మి , ఐ.సి. ఎన్ సిస్టర్ బ్లాస్మా, శానిటేషన్ సూపర్ వైజర్ హరీష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులకు భారీ స్పందన

చందుర్తి జూన్ 6 ప్రభాతవార్త:




చందుర్తి మండలం మర్రిగడ్డ, జోగాపూర్ గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులకు భారీ స్పందన లభించింది, ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. చందుర్తి మండలంలో మర్రి గడ్డ గ్రామంలో 68, జోగాపూర్ గ్రామంలో 41 వివిధ భూ సమస్యలపై మొత్తం 109 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు.ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్, సీనియర్ అసిస్టెంట్ అంజాత్ సిబ్బంది కార్తీక్, తిరుపతి,హరీష్, శ్రీకాంత్ శివ,సురేష్, పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి ఇంచార్జు ఎస్ఐగా మోతిరాం బాధ్యతలు స్వీకరణ

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల ఇంచార్జు ఎస్ఐగా మోతిరాం శుక్రవారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించినఎస్ఐ అశోక్ ఇల్లంతకుంట మండలానికి బదిలీ కాగా వేములవాడ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహించిన ఎస్ఐ మోతిరాం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మోతిరాం మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలోశాంతి భద్రతల పరిరక్షణ మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## బిజెపి ఆధ్వర్యంలో మండల కార్యశాల కార్యక్రమం

◉ మొక్కలు నాటిన బిజెపి నాయకులు

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ భారతీయ జనతా పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో చింతల టనా గ్రామములో మండల కార్యశాల నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్ హాజరై 2025 జూన్ లో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరవేయడం అలాగే సేవా సుపరిపాలన పేదల సంక్షేమం మరియు వికాసిత్ భారత్ దార్శనికతల కార్యకలాపాలను అన్ని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు ఇందులో భాగంగా పర్యావరణ దినోత్సవాల సందర్భంగా మండల పార్టీ శాఖ ఆధ్వర్యంలో 5 మొక్కలు నాటారు. ప్రతి కార్యకర్త నాయకుడు అయిదు మొక్కలు నాటాలని వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డవేని రాజు, కో కన్వీనర్ గుగ్గిళ్ళ చిన్న, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, గుండెకర్ల లక్ష్మణ్, మాజీ మండల అధ్యక్షులు సురువు వెంకట్, నాయకులు చంద్రగిరి ప్రశాంత్,నర్సింగోజు శంకర్, గంట మహేష్, ఎరుగొక్కుల రమేష్, తిప్పర వేణి రాజు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రుద్రంగి ప్రభాతవార్త:

రుద్రంగి బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో చేసిన కార్యక్రమాల గురించి బిజెపి మండల అధ్యక్షుడు కర్ణవత్తుల వేణు ఆధ్వర్యంలో మండల శాఖ కమిటీ సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని కోరారు.ప్రతి ఇంటికి తిరుగుతూ.11సంవత్సరాల కాలంలో ప్రధాని మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి అలాగే ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అవినీతి అక్రమాలను బయట పెడుతూ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయక మాటలతో ఎలా మోసం చేస్తున్నారో ప్రజలకు వివరించి చెప్పి స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో,పడాల గణేష్,గండి శ్రీనివాస్,నేవురి కిషన్,గడ్డం గణేష్, గసికంటి వెంకట్,అక్కినపెల్లి నర్సింగరావు,మొగుళ్ల శ్రీహరి,పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

■బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్

చందుర్తి జూన్ 6 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి వివరించాలని బిజెపి పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యశాల కార్యక్రమాన్ని బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజయేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు, దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి పౌరుడికి చేరవేయడం అలాగే సేవా సుపరిపాలన పేదల సంక్షేమం, వికాసిత్ భారత్ దార్శనికతల కార్యక్రమాలను అన్ని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని కోరారు, ఇందులో భాగంగా పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు, కన్వీనర్ మోత్కుపల్లి రాజశేఖర్, కో కన్వీనర్ బోరుగాయ తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల హనుమాయ్య చారి, నాయకులు చింతకుంట గంగాధర్, చింత కుంట సాగర్, బూత్ అధ్యక్షులు తోట శంకర్, కొక్కుల నరేష్, నిఖిల్,గణేష్, శ్రీచరణ్, అభి,తిరుపతి, కళ్యాణ్ పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేసేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి

– కాంగ్రెస్ పాలనలో అరిగోస పడుతున్న రైతన్న

– మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

ముత్తారం, ప్రభాతవార్త:



రైతును రాజుగా చేసేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యాన పట్టు పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాంసాని సమ్మయ్య అనే రైతు సాగు చేసిన ఆయిల్ పామ్ తొలి పంట దిగుబడిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తరువాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కెసిఆర్ చేసిన ప్రతి ఆలోచన రైతు బాగో కోసమేనని అన్నారు. సంవత్సరంలో ఒకే పంటకు పరిమితమైన రైతులు సరైన దిగుబడి రాక అప్పుల పాలై ఆత్మహత్య చేసుకుంటున్నారని, పంట సాగు విధానంలో మార్పు వస్తే బాగుంటుందనే గొప్పగా ఆలోచన చేశారని, ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటిసారి ఆయిల్ పామ్ సాగుకు ప్రోత్సాహం అందించారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు అరిగోస పడుతున్నారని, కరెంట్, నీళ్ల అందడం లేదని, కనీసం పెట్టుబడి సాయం కడూఅ ఇవ్వకపోవడం వల్ల అనేక విధాలుగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.

## కాంగ్రెస్ నేతల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన చుంచు రాజమ్మ ప్రథమ వర్ధంతిలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం శుక్రవారం పాల్గొన్నారు. మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, గ్రామ శాఖ అధ్యక్షులు పెగడ కుమార్, కాంగ్రెస్ నాయకులు కసివొజ్జుల శ్రీనివాస్, పాశం మొగిలి, కల్వచర్ల మల్లయ్య, ఘనవేన భూమయ్య, బుర్ర కృష్ణ, చుంచు సురేష్ తదితరులున్నారు.

## జనగామను ఒకటవ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

సిపిఐ నగరకార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్‌కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 9వ డివిజన్‌గా ఉన్న జనగామను డివిజన్‌ల సంఖ్య పెంపుదలలో భాగంగా 12వ డివిజన్‌గా కార్పొరేషన్ అధికారులు ఇచ్చిన పత్రికా ప్రకటనలో ప్రకటించారని, దానికి బదులుగా ఒకటవ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఇతర వార్డులకు చెందిన ఓట్లను జనగామలో కలుపకుండా ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించాలని కోరారు. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. కార్పొరేషన్ అధికారులు ప్రకటించిన పత్రికా ప్రకటనలో జనగామకు చెందిన ఇంటి నెంబర్ 721 నుంచి 72400 వరకు అగుపడుట లేదని, ఈ ఓట్లు ఏ డివిజన్‌లో కలిపారో తెలియని పరిస్థితి ఉందని, పార్ట్ అని ప్రకటనలో పెట్టడం వల్ల అందులో ఏ ఇంటి నెంబర్‌లు ఉంటాయో ప్రజలు అనుకుంటున్నారని, జనగామలో ఉన్న ఓట్లను ఇతర డివిజన్‌లో కలుపకుండా, పురాతన చరిత్ర కలిగిన జనగామను ప్రత్యేక డివిజన్‌గా, 12వ డివిజన్‌కు బదులుగా ఒకటో డివిజన్‌గా మార్చాలని ఆయన కార్పొరేషన్ అధికారులను కోరారు.

## భద్రత అవగాహన సదస్సు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5లో శుక్రవారం ప్రత్యేక భద్రత అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ ఎస్.మధుసూదన్ హాజరై కార్మికులు పనిచేసేటప్పుడు తీసుకోవలసిన రక్షణ సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎస్.సాయిప్రసాద్, ఓసిపి 5 ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.చంద్రశేఖర్, అఫిషియేటింగ్ జిఎం పొనగోటి శ్రీనివాస్, అధికారులు గంధం రాములు, మహేష్, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్ తదితరులున్నారు .

## మంథని ఎక్సైజ్ పోలీసుల విస్తృత తనిఖీలు

– 200 లీటర్ల ఇప్పపువ్వు, బెల్లం పానకం ధ్వంసం

– తహశీల్దార్ ముందు ఇద్దరి బైండోవర్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, సందరెడ్డి, జిల్లెలపల్లి, అడవీ శ్రీరాంపూర్ గ్రామాల్లో మంథని ఎక్సైజ్ సిఐ రాకేష్ కుమార్, ఎస్ఐ సాయి కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి సరిహద్దు అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారీ కోసం సిద్ధంగా ఉంచిన ఇప్పపువ్వు బెల్లం పానకం సుమారు 200 లీటర్లు లభ్యం కాగా ధ్వంసం చేశారు. గతంలో ఓడేడు, అమరాబాద్ ప్రాంతాలలో నాటు సారాయి అమ్మకాలు జరుపుతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను ముత్తారం తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. గ్రామాల్లో ఎవరైనా నాటు సారాయి అమ్మిన, రవాణా చేసిన, తయారు చేసిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది రాజేందర్, శ్రీను, రఘురాం, రవి తదితరులున్నారు.

## విద్యను వ్యాపారంగా నిర్వహిస్తున్న ప్రైవేటు స్కూల్స్, కళాశాలలపై చర్యలు శూన్యం

బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజకవర్గంలో విద్యను వ్యాపారంగా నిర్వహిస్తున్న ప్రైవేటు స్కూల్స్, కళాశాలలపై చర్యలు శూన్యమని బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గ యువజన విభాగం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొన్ని ప్రైవేట్ స్కూల్స్, కళాశాలలకు సంబంధించిన సరైన ప్రభుత్వ అనుమతి పత్రాలు లేకున్నా, సేఫ్టీ రూల్స్ పాటించకుండా స్కూల్స్ కళాశాలలను నిర్వహిస్తూ వారి వివిధ రకాలుగా తల్లిదండ్రులను ఆకర్షించే పేర్లు, సిబిఎస్ఇ సెలబస్, టాలెంట్ స్కూల్స్, ఐఐటీ, నీట్ సంబంధిత ఫ్యాకల్టీ లేకుండా స్కూళ్లు, కాలేజీల పేర్లతో నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, డ్రెస్సులు, షూలు అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారంగా నిర్వహిస్తున్నారని, అంతేగాకుండా విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అధిక ఫీజుల పేర్లతో దోచుకుంటూ వారిని మనోవేదనకు గురి చేస్తున్నారని, ప్రైవేటు స్కూల్స్, కాలేజీలపై ఎంఇఓ, డిఈఓ దృష్టి పెట్టాలని కోరారు.




## వరిధాన్యం కొనుగోళ్లలో మంథని పీఏసిఎస్ రికార్డు

4.26 లక్షల క్వింటాళ్ల వరిధాన్యం సేకరణ

మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని రూరల్, ప్రభాతవార్త:



వరి ధాన్యం కొనుగోలులో మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పెద్దపల్లి జిల్లాలోనే రికార్డ్ స్థాయి ధాన్యం కొనుగోళ్ల లో సరికొత్త రికార్డు నెలకొల్పిందనీ మంథని పీఏసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో అత్యధిక స్థాయిలో కొనుగోళ్లు ఈసారి మంథని పీఏసిఎస్ 4లక్షల 26వేల 860 క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించి సరికొత్త రికార్డ్ సృష్టించిందన్నారు. ఐటి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో గ్రామ గ్రామానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంజూరూ ఇప్పించి రైతుల ముంగిట్లోనే కల్లాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో పక్కా ప్రణాళిక తో ముందస్తుగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు జరిపామని అన్నారు. రైస్ మిల్లర్లు గతంలో క్వింటాళ్ కు రెండు మూడు కిలోల ధాన్యం కోత విధించేవారని, ఈసారి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో మిల్లర్లు ధాన్యంలో ఒక్క గింజ కూడా కోత విధించకుండా చూశామన్నారు. ఈ రబీ సీజన్ లో సంఘం పరిధిలో నిర్వహిస్తున్న (35) వరి ధాన్యం కేంద్రాల్లో ఈ రబీ సీజన్ లో విజయవంతంగా కొనుగోళ్లు జరిగేలా సహకరించిన ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, పౌర సరఫరాల శాఖ డిఎం, డిసిఎస్ఓ తో పాటు పలువురు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ గెలల సేకరణ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల కేంద్రంతోపాటు అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ గెలల సేకరణ శుక్రవారం నిర్వహించారు. మూడున్నర సంవత్సరాల క్రితం కల్యాణపు రాయమల్లు, నాంసాని సమ్మయ్యల తోటలలో నాటిన ఆయిల్ పామ్ పంట మొదటి కోతకు రాగా గెలల సేకరణ చేపట్టారు. ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో తిరుమల ఆయిల్ కం ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు గెలలను కొనుగోలు చేస్తున్నారని, మిగతా రైతులు కూడా ముందుకు వచ్చి ఈ వానాకాలంలో ఆయిల్ పంటని సాగు చేయాలని ఉద్యాన శాఖ అధికారి ఏ.జ్యోతి కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, డ్రిప్ కంపెనీ సిబ్బంది, రైతులు సుదాడి సంపత్ రావు, లింగారవు, వకులారాణి, విజ్జగిరి రామయ్య, శ్రీధర్ రావు తదితరులున్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

నరేంద్ర మోడీ ప్రధానిగా 11 సంవత్సరాల పాలన పూర్తి అయిన సందర్భంగా అంతర్గాం మండల కేంద్రంలో బిజెపి అంతర్గాం మండల అధ్యక్షుడు బోడకుంట సుభాష్ ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో 4 వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, ప్రధాన మంత్రిగా నరేంద్ర మోడీ దేశంలో సమవర్ధవంతమైన పాలన అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలసాని సత్యం, అలకుంట మల్లేష్, కొల్లూరి లక్ష్మణ్, ఆకుల హరీష్, మాడ ప్రభాకర్ రెడ్డి, మీడివెల్లి అంజి, మీడివెల్లి శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నీటిని తరలిస్తే చర్యలు తీసుకుంటాం

### ◆ ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

ప్రభాతవార్త, పెగడపల్లి:



అక్రమంగా సాగునీటిని తరలిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలో ని నామాపూర్ గ్రామంలోని జంగం కుంట చెరువును ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం పరిశీలించారు.. గ్రామంలో జరుగుతున్న కాళేశ్వరం లింకు టు పైపులైన్ పనులు జరుగుతున్న స్థలం పక్కనే ఉన్న చెరువులోని నీటిని మెగా కంపెనీ వారు పైపుల ద్వారా నీటిని తరలించారని స్థానిక రైతులు అధికారులకు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చెరువును పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ చెరువులో సాగు నీటిని ఎట్టి పరిస్థితుల్లో తీయవద్దని ఇరిగేషన్ శాఖ డీఈ నర్సింగరావును ఆదేశించారు. రైతులు త్యాగం చేసి భూములను ప్రభుత్వానికి ఇవ్వడం వాళ్లని నేడు ప్రాజెక్టు పనులు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, రైతులు తమ విలువైన భూములను ఇచ్చినప్పుడు వారిని గౌరవించడం నేర్చుకోవాలని కంపెనీ ప్రతినిధులకు సూచించారు. స్థానికంగా ఉన్న ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు స్థానిక రైతులను సంప్రదించి సమస్యను పరిష్కరించాలి తప్ప రైతుల అనుమతి లేకుండా అక్రమంగా నీటిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా మెగా కంపెనీ సిబ్బంది స్థానిక రైతులను ఇబ్బంది పెడుతున్నారని రైతులు లక్ష్మణ్ కుమార్ కు విన్నవించారు.. రైతులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని మరోసారి ఇలాంటి సమస్య ఉత్పన్నమైతే చట్టపరమైన చర్యలు కూడా ఉంటాయని మెగా కంపెనీ ఏజీఎం దినేష్ సింగ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మార్కెట్ కమిటీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, కాంగ్రెస్ నాయకులు సింగసాని స్వామి, చెట్ల కిషన్, మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, ముదిగంటి పవన్ రెడ్డి ,ఇనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి ,భరత్ రెడ్డి, కొల్లూరు రవి స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :



నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌లకు గొల్లపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. శుక్రవారం వెలువడిన ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్‌షిప్ ఫలితాలలో గొల్లపల్లి మోడల్ స్కూల్లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులు కె హర్షిత్ రెడ్డి, బి లాస్య, ఎస్ రిషిక, ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుంకరి రవి, తల్లితండ్రులు విద్యార్థులను అభినందించారు. ఈ స్కాలర్‌షిప్ కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్ల పాటు సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున అందజేస్తుందని ప్రిన్సిపాల్ సుంకరి రవి తెలిపారు. అభినందించిన వారిలో ప్రిన్సిపల్ ఎస్ రవి, వైస్ ప్రిన్సిపాల్ జి తిరుపతి ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది

●ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి

ఎండపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను నమోదు చేయించి నాణ్యమైన విద్యను పొందండి అని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి. అన్నారుమండలంలోని గుల్లకోట గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి, ఆధ్వర్యంలో బడి ఈడు పిల్లలను అలాగే బడి బయట ఉన్న విద్యార్థులను పాఠశాలలో చేర్పించే నిమిత్తం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం పాఠశాల అభివృద్ధి కొరకు బడిబాట విజయవంతం నిమిత్తం గ్రామస్తులతో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. బడి ఈడు పిల్లలను స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే నమోదు చేయించి 100శాతం నమోదు కొరకు కృషి చేయాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేశానికి వెన్నుముక మోడీ

### -నిమ్మ పెల్లిలో విజయ యాత్ర

కొనరావుపేట ప్రభాతవార్త:



కోనరావుపేట మం డలం నిమ్మ పెల్లి గ్రామంలో మోడీ ప్రభు త్వానికి 11 ఏళ్ల విజయ యాత్ర కార్య క్రమం నిర్వ హిం చారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు అల్లాడి రమేష్ మాట్లాడుతూ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ విజయవంతంగా 11 ఏళ్లపూర్తయ్యాయనిప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబెట్టింది మహిళల సాధికారతను రైతుల సంక్షేమ గ్రామ అభివృద్ధి వృద్ధుల సంక్షేమము వంటి అనేక కార్యక్రమాలను చేపట్టి వన్ మెన్ వన్ ఎలక్షన్ భారత్ ఉజ్వల యోజన సీఎం కిసాన్ బేటి బచావో బేటి పడావో వంటి పథకాలు భారతదేశంలోని ఎంతోమంది నిరుపేదలకు అందాయన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుల కృష్ణస్వామి భాజపా మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ మాజీ వైస్ ఎంపీపీ తీగల రవీందర్ గౌడ్ భాజపా నాయకులు సురేష్ గౌడ్ రమేష్ చీకటి మధు కుస సురేష్ దుర్గం తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### ❍ మండల విద్యాధికారి రామచంద్రం

ఎండపల్లి, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని మండల విద్యాధికారి జి.రామ చంద్రం అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఫ్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొన సాగిందిదానిలో భాగంగా మండలంలోని గుల్లకోట గ్రామంలో గ్రామసభ నిర్వహించి ఉపాధ్యాయులు ప్రజలతో కలసి అవగాహన ర్యాలీ చేపట్టారు అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిస్తే చేకూరే ప్రయోజనాలు,ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలు , మధ్యాహ్న భోజనం,ఉచిత యూనిఫాం,పుస్తకాలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామస్తులు, తల్లితండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్‌లో బడిబాట

చందుర్తి జూన్ 6 ప్రభాతవార్త:

చందుర్తి మండలం, నర్సింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్ మాట్లాడుతూ...విలువలతో కూడిన నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందించడం జరుగుతుందన్నారు, కావున గ్రామస్తులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలంధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, గణేష్ మాజీ ఎస్ఎంసి చైర్మన్ భైరబోని రమేష్, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు. నర్సింగాపూర్ విద్యార్థుల ప్రతినర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ ఉపకార వేతనానికి ఎంపికయ్యారు, మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ చూపినట్లు హెచ్ఎం. జితేందర్ తెలిపారు. పాఠశాలకు చెందిన ఒరుగంటి రిత్విక, కపిల శ్రీహర్ష, తీగల చైత్రిక్ అనే విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్ కు ఎంపిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు, ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి 12,000 వేల చొప్పున నాలుగు సంవత్సరాల పాటు ఈ స్కాలర్‌షిప్ వస్తుంది. ఈ విద్యార్థులను గ్రామపంచాయతీ ఆవరణలో సన్మానించారు.



## రెవెన్యూ సదస్సులకు అనూహ్య స్పందన

గొల్లపల్లి, ప్రభాతవార్త:



దీర్ఘకాలంగా పేరుకుపోయిన భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు మండల వ్యాప్తంగా మంగళవారం నుండి ప్రారంభమైన భూభారతి రెవెన్యూ సదస్సులకు అనూహ్య స్పందన లభిస్తున్నది. భూ సంబంధిత సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు నిర్వహించాలని నిర్ణయించింది. మండల రెవెన్యూ అధికారులు రూపొందించిన షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. భూభారతి రెవెన్యూ సదస్సులు ఈ నెల మూడవ తేదీ నుండి ప్రారంభించగా ఈ నెల 20 వ తేదీ వరకు జరగనున్నాయి. శుక్రవారం మండలం లోని లోత్తునూర్, మల్లన్నపేట గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు లో మల్లన్నపేటలో 125, లోత్తునూరు లో 78 దరఖాస్తులు స్వీకరించినట్టు తహశీల్దార్ వరందన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు జీవన్, అనూష, సిబ్బంది నవీన్, రాజేందర్ ,రమేష్, షబానా, మమత, మమత, హుస్సేన్, తిరుపతి లు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్‌కు నామాపూర్ స్కూల్ విద్యార్థి ఎంపిక

పెగడపల్లి, ప్రభాతవార్త:



నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్‌లకు నామాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి ఆకాష్ ఎంపిక య్యారు. ఈ సందర్భంగా ఆకాష్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల విద్యాధికారి సులోచన, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు. ఈ స్కాలర్‌షిప్ కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్ల పాటు సంవత్సరానికి రూ.12 వేలు చొప్పున అందజేస్తుందని విద్యాధికారి సులోచన తెలిపారు.

# బడిబాటను విజయవంతం చేయాలి

**❖ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీల్లో నమోదు శాతం పెంచాలి**

**❖ కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:





బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, మండల విద్య అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఐసిడిఎస్ సిబ్బందితో బడిబాట, అంగన్వాడి బాట కార్యక్రమం పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 6 నుండి 19 వరకు బడిబాట నిర్వహించాలని, షెడ్యూల్ ప్రకారం ప్రతిరోజు బడిబాట కార్యక్రమంలో చేపట్టాల్సిన అంశాల్ని తూచా తప్పకుండా పాటించాలన్నారు. ప్రతి గ్రామంలో బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలల్లో, ఆరేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీల్లో చేర్పించేట్లు చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలను గురించి తెలియజేయాలని, విభిన్న రంగాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను, వారు రాణిస్తున్న తీరును వివరించాలని సూచించారు. అంగన్వాడీలో కొత్త సిలబస్ ప్రకారం శిక్షణ పొందిన టీచర్ల ఆధ్వర్యంలో పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, చక్కటి ప్లే స్కూల్ మెటీరియల్ తో పాటు, యూనిఫామ్, పోషకాహారం వంటివి అందజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీ విస్తృత సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి చిన్నారులను అంగన్వాడిలో చేర్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సదుపాయాలు కల్పించామని, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పాఠశాలల్లోని సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ర్యాలీలు, బ్యానర్లు, పోస్టర్ ప్రదర్శన, కరపత్రాల పంపిణీ ద్వారా డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని అన్నారు. విద్యావాహిని వాహనాల ద్వారా, వివిధ రకాల ప్రసారమాధ్యమాల ద్వారా విద్యాశాఖ సేవలు ప్రతీ ఇంటికి చేరే విధంగా ప్రచారం చేయాలని సూచించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సంవత్సరం ప్రతి పాఠశాలకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ బుక్స్ ఇప్పటికే మండలాల నుండి పాఠశాలలకు చేరాయని, పాఠశాల ప్రారంభం రోజు ప్రతి విద్యార్థికి అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసి అర్హత కలిగిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్చుకునే విధంగా ఐసిడిఎస్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని అన్నారు. బడి ఈడు పిల్లలు, బడి మానేసిన దీర్ఘకాలికంగా బడికి రాని పిల్లలను గుర్తించి స్వయం సహాయక సంఘాల సాయంతో ప్రభుత్వ పాఠశాలలో వారిని నమోదు చేయించాలని అన్నారు. ఐదు నుండి 14 సంవత్సరాల బడి బయట పిల్లలను గుర్తించాలని, బాల కార్మికులను గుర్తించి వెంటనే పాఠశాలలోని చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి మొండయ్య, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి ఆంజనేయులు, సిడిపిఓలు, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండగ సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బక్రీద్ పండగ నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ తరపున భద్రతాపరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రధాన కూడళ్లలో,మసీదులు, మార్కెట్ ప్రాంతాలు, టవర్ సర్కిల్ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ పికెట్స్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ ప్రత్యక్షంగా పరిశీలించి భద్రతాపరంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ బక్రీద్ పండగను అందరూ కలిసిమెలిసి శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని దీని కోసం పోలీస్ శాఖ అవసరమైన భద్రతాయపరమైన ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతి చెక్ పోస్ట్ నందు పోలీసు సిబ్బంది తో 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టి పశువుల అక్రమ రవాణా జరగకుండా విధులను నిర్వర్తిస్తున్నట్లు తెలియజేశారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే వదంతులను నమ్మవద్దని వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలను పోస్ట్ చేసిన ,ఫార్వార్డ్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ల పై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఎస్. ఐ కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలి

**◆ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు"బడిబాట మరియు పాఠశాలల పున ప్రారంభం" పై శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ గారి సమావేశము. జగిత్యాల జిల్లా విద్యాశాఖ 2025 2026 విద్యా సంవత్సరానికి ఆరంభానికి ముందుగానే జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖల జిల్లా అధికారులకు, సమస్త మండల విద్యాధికారులకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ గారి ఆధ్వర్యంలో పాఠశాల సన్నద్ధతపై మరియు బడిబాటలో అమలు చేయవలసిన చర్యలను వివరిస్తూ అన్ని గ్రామాలలో పాఠశాలను ఇప్పట్నుండే పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల మౌలిక వసతులు ,తరగతి గదులు , త్రాగునీటి వసతులు ,టాయిలెట్ శుభ్రత , వంటగదుల శుభ్రత , వంట సరుకుల నాణ్యత లాంటి చర్యలు తీసుకోవాలని, కిచెన్ గార్డెన్ తప్పనిసరిగా మెయింటైన్ చేసేలా చూడాలని , బడిబాటలో తప్పనిసరిగా ప్రతి టీచర్ డోర్ టు డోర్ సర్వే చేసినప్పుడే మరియు అదేవిధంగా స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మరియు ఎంఈవోలు మానిటరింగ్ చేసినప్పుడే బడిబాట విజయవంతం అవుతుందని అందుకు ప్రతి శాఖ వారు సహకారం అందించాలన్నారు. ప్రత్యేక అవసరాలు గల సిడబ్ల్యూఎస్ఎన్ విద్యార్థులు పదవ తరగతిలో ఉన్నట్లయితే వారికి డిఆర్డిఓ సహకారంతో సంబంధిత సర్టిఫికెట్లు ఇప్పించి రాబోయే ఎస్ఎస్సి లో అందరు పాస్ అయ్యేవిధంగా చూడాలని సూచించారు. సమావేశానికి జిల్లా విద్యాధికారి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు మరియు సమస్త మండల విద్యాధికారులు , జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుకు
# రైతులు ముందుకు రావాలి

**★జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఆయిల్ పామ్ సాగు కు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం రోజున జిల్లాలో ఆయిల్ ఫామ్ మొదటి పంటగా 4 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మొదటి ఆయిల్ ఫామ్ గెలల కోతకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆయిల్ ఫామ్ సాగుకు రైతులందరూ ముందుకు రావాలని, ఆయిల్ ఫామ్ సాగు తో రైతులకు అనేక లాభాలు ఉన్నాయని అన్నారు. ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన పత్తి శ్రీనివాసరెడ్డి అనే రైతు 2.50 ఎకరాలలో 150 చెట్లు నాటడం జరిగిందని, నాలుగు సంవత్సరాల తర్వాత కోతకు రావడం జరిగిందని, ఇదే స్ఫూర్తిని తీసుకొని మిగతా రైతులకు కూడా ఆయిల్ ఫామ్ ఏర్పాటుకు ముందుకు రావాలని అన్నారు. రైతుల సమస్యలు ఏమైనా ఉంటే తమకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు కలెక్టర్ సూచన మేరకు ఉపాధి హామీ పథకంలో కూడా అంతర కృషికి కలుపు తీయడం చేర్చాలని, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని త్వరగా ప్రారంభించాలని రైతులు కలెక్టర్ కు విన్నవించారు. రైతుల సమస్యల మేరకు కోతకు పూర్తయిన ఆయిల్ ఫామ్ రైతులకు త్వరగా డబ్బులు వారి ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో వచ్చే సంవత్సరం మార్చిలోగా ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ పూర్తి అవుతూ ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గేలల కోత పూర్తయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీకి తీసుకెళ్తున్న వాహనానికి జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించారు. మరియు శ్రీనివాస్ రెడ్డి పొలంలో ఆయిల్ ఫామ్ మొక్కను నాటారు. ఈ ఆయిల్ ఫామ్ తోట వేసినందుకు శ్రీనివాసరెడ్డి దంపతులను జిల్లా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, తహసిల్దార్ జగదీశ్వర్ రావు, ఆయిల్ ఫామ్ కంపెనీ సీఈవో కేసు కళ్యాణ్ కర్, ఆర్టికల్చర్ అధికారి మహేష్, కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పై వచ్చిన
# ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి

**◆జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని మూలసాల గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విచారణ పూర్తి చేసే పరిష్కరించాలని అన్నారు. వచ్చిన దరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూ భారతి చట్ట ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి తహసిల్దార్ రాజయ్య తదితరులున్నారు.